https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 261 | కర్నూలు | బుధవారం అక్టోబర్ 22 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్. సబ్‌స్క్రైబ్. లైక్.

విలేకరులు కావలెను

శ్రీచక్ర

మీ..

డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్

9848334101
8333000509

# ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులే

విధి నిర్వహణ కోసం ఎందరో కుటుంబాలకు దూరం

సమాజంలో శాంతిభద్రతలతోనే పెట్టుబడుల రాక

పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల కఠిన వైఖరి

ఈగిల్, శక్తి విభాగాల ఏర్పాటుతో ఆధునికంగా పోలీస్ శాఖ

డ్రగ్స్,గంజాయి, ఎర్రచందనం ముఠాల ఆటకట్టేల కృషి

పోలీస్ అమరుల దినోత్సవం సందర్భంగా చంద్రబాబు నివాళి





అమరావతి,అక్టోబర్21(శ్రీచక్ర) ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులేనని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విధి నిర్వహణ కారణంగా తమ కుటుంబంతో సరిగా గడపలేని పరిస్థితి వారిదని చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పోలీసు అమరవీరుల స్తూపం వద్ద సీఎం నివాళులర్పించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి మాట్లాడారు. 1959 అక్టోబర్ 21న మన సీఆర్‌పీఎఫ్ దళాలు వీరోచిత పోరాటం చేశాయి. చైనా సైనికులపై పోరాడి 10 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ అమరవీరుల సంస్మరణ దినం నిర్విహించు కుంటున్నాం. వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ మనమంతా స్ఫూర్తి పొందుతున్నాం అన్నారు. సమాజంలో అలజడులు ఉంటే పెట్టుబడులు రావు. శాంతిభద్రతల విషయంలో రాజీపడకుండా పనిచేస్తున్నాం. నేరరహిత సమాజం కోసం అందరూ పనిచేయాల్సిన అవసరముందని సిఎం అన్నారు. సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలు పెరిగాయి. సీసీ కెమెరాలు, డ్రోన్లు, గూగుల్ టేకౌట్‌లు విస్తృతంగా ఉపయోగించుకోవాలి. పోలీసు యంత్రాంగానికి సీసీ కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయి. ఎవరు, ఎక్కడ, ఏ తప్పు చేసినా ఆధారాలతో పట్టుకునే పరిస్థితి రావాలి. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రగ్స్, గంజాయి స్థావరాలను గుర్తించి ధ్వంసం చేస్తున్నాం. స్మగ్లింగ్‌ను పోలీసులు అరికడుతున్నారు. ఎర్రచందనం దొంగల ఆట కట్టిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడవద్దు ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా.

# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి

ఆయోధ్యలో రామాలయం తరవాత రెండో దీపావళి

ప్రజలకు దీపావళి శుభాకాంక్షల్లో మోడీ ప్రస్తావన



న్యూఢిల్లీ,అక్టోబర్21(శ్రీచక్ర) : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలివిన ఆయన.. ఆపరేషన్ సిందూర్ కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి.. జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జీఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ది చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి.. యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ.. మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఇక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు.

# మహిళా సాధికారతకు చంద్రబాబ కృషి

శక్తి యాప్‌తో మహిళల భద్రతకు పెద్దపీట

పోలీస్ అమరవీరుల సంస్మరణలో హోంమంత్రి అనిత



అమరావతి,అక్టోబర్21(శ్రీచక్ర) : మహిళా సాధికారత, రక్షణ కోసం సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అందులో భాగంగా శక్తి యాప్‌ను తీసుకు వచ్చామన్నారు. మంగళవారం పోలీసుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ అమర వీరులకు హోం మంత్రి అనిత ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ సమర్థవంతంగా పని చేస్తుందన్నారు. ఆపరేషన్ సేఫ్ పేరిట విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు చర్యలు చేపట్టామన్నారు.సైబర్ స్టేషన్ల ఏర్పాటు.. సీసీ కెమెరాలు, డ్రోన్లు సైతం ఏర్పాటు చేశామని వివరించారు. రాష్ట్ర ప్రజల భద్రత కోసం సీఎం చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చర్యలపై హోమ్ మంత్రి అనిత ప్రశంసలు కురిపించారు. అంతకు ముందు పోలీస్ అమరవీరులకు సీఎం చంద్రబాబు నాయుడు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతోపాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# భీమవరం డీఎస్పీ జయసూర్యపై నివేదిక

తరచూ సివిల్ వివాదాల్లో తలదూర్చడంపై ఆగ్రహం

ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన డిప్యూటి సిఎం పవన్




అమరావతి,అక్టోబర్ 21(శ్రీచక్ర) : భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. సివిల్ తగాదాల్లో తలదూరుస్తున్న డిఎస్పీపై నివేదిక ఇవ్వాలని ఎస్పీని ఆదేశించారు. డీఎస్పీ జయసూర్యపై పవన్ కళ్యాణ్‌కు తరచూ ఫిర్యాదులు వెళ్లాయి. పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాలలో జయసూర్య జోక్యం చేసుకొంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నట్లు పవన్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అంశంపై వెంటనే చర్యలు ఉపక్రమించారు పవన్. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో దీనిపై ఫోన్‌లో చర్చించారు. డీఎస్పీకి సంబంధించిన వ్యవహారంపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ జయసూర్యపై వచ్చిన ఫిర్యాదుల విషయాన్ని ప్రస్తావించి అతడి వ్యవహారశైలిపై నివేదిక పంపించాలని ఎస్పీకి పవన్ ఆదేశాలు జారీ చేశారు.అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని ఎస్పీకి ఉపముఖ్యమంత్రి సూచించారు. ఇలాంటి వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీకి పవన్ కళ్యాణ్ ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.

# నేటినుంచి చంద్రబాబు దుబాయ్ పర్యటన

మూడ్రోజులపాటు పారిశ్రామికవేత్తలతో భేటీ


విశాఖ సిఐఐ సదస్సుకు స్వయంగా ఆహ్వానం

అమరావతి,అక్టోబర్ 21(శ్రీచక్ర) : నేటినుంచి మూడు రోజుల పాటు యూఏఈలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. పెట్టుబడుల సాధన కోసం యూఏఈలో ముఖ్యమంత్రి బృందం పర్యటన చేపట్టనుంది. వచ్చే నెల 14-15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్షిప్ సమ్మిట్‌కు వివిధ సంస్థల ప్రతినిధులను చంద్రబాబు స్వయంగా ఆహ్వానించనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి సీఎం చంద్రబాబు దుబాయ్ వెళ్లనున్నారు. 3 రోజుల్లో వివిధ అంతర్జాతీయ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో వన్ టు వన్ మీటింగులకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. పారిశ్రామికవేత్తలతో పాటు యూఏఈకి చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోనూ భేటీ కానున్నారు. రేపు దుబాయ్‌లో సిఐఐ రోడ్ షో కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొనున్నారు. దుబాయ్‌లో మూడవ రోజు ఎపి ఎన్÷-ఆర్‌టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొనున్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా 22వ తేదీ



ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూధా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో రేపు సీఎం చంద్రబాబు సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రియల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులు-షిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు చర్చించనున్నారు. అంతేకాకుండా, పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు టిజి భరత్, బిసి జనార్ధన్ రెడ్డి, సీఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఏపీ ఇడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి పాల్గొననున్నారు.‘ వేత్తలను ఆకట్టుకునేందుకు ఇప్పటికే సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో సీఎం చంద్రబాబు, నారా లోకేష్ రోడ్ షోలు నిర్వహించారు.

# వామ్మో.. ప్రమాదకర స్థాయికి ఢిల్లీలో వాయుకాలుష్యం



న్యూఢిల్లీ, అక్టోబర్ 21(శ్రీచక్ర) : దేశ రాజధాని ఢిల్లీని వాయు కాలుష్యం కమ్మేసింది. ఢిల్లీ గాలిలో వాయు కాలుష్యం మరింత పెరిగింది. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజధానిలో ప్రజలు టపాకాయలతో హోరెత్తించారు. దీపావళి పండుగను ఢిల్లీ వాసులు ఘనంగా జరుపుకున్నారు. అయితే పండల సెలబ్రేషన్స్ అనంతరం ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో సెంటర్ కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ 2 ను అమలు చేస్తోంది. ఢిల్లీలో పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం అధికంగా నమోదైంది.

# ఏపీకి గూగుల్.. తమిళనాడులో రచ్చపై స్పందించిన మంత్రి లోకేష్..

గూగుల్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. గూగుల్ కంపెనీ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోంది. కొద్దిరోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మాట్లాడుతూ వైజాగ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వైజాగ్‌ను అద్భుతమైన నగరం



అంటూ ప్రశంసలు కురిపించారు. అయితే, ఏపీలో గూగుల్ కంపెనీ డేటా సెంటర్ ఏర్పాటు చేయటంపై తమిళనాడులో రచ్చ మొదలైంది.అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకేల మధ్య రచ్చ జరుగుతోంది. రెండు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. సుందర్ పిచాయ్ తమిళ వ్యక్తి అయినప్పటికీ గూగుల్ పెట్టుబడులను ఏపీలో పెడుతున్నాడని, స్టాలిన్ సర్కార్ పెట్టుబడులు తేలేకపోయిందని ఏఐఏడీఎమ్‌కే విమర్శలు చేస్తోంది. తమిళనాడులో జరుగుతున్న ఈ రచ్చపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియోను షేర్ చేశారు.ఆ వీడియోలో ఏఐఏడీఎంకే నాయకుడు మాట్లాడుతూ.. ‘గూగుల్ కంపెనీ ఆంధ్రాలో పెట్టుబడులు పెడుతోంది. ఆ గూగుల్ కంపెనీ సీఈఓ సుందర్ పిచాయ్ మన మధురైకి చెందిన వాడు. ప్రభుత్వం గూగుల్‌కు అవకాశం ఇచ్చి ఉంటే మన రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వచ్చేవి’ అని అన్నారు. దీనిపై అధికార పార్టీ నాయకుడు స్పందిస్తూ..‘జయ లలిత నిర్లక్ష్యం కారణంగానే చాలా కంపెనీలు ఆంధ్రాకు వెళ్లిపోయాయి’ అని అన్నారు.

# సంపాదకీయం


## బ్రహ్మోస్ దబిడిదిబిడే

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత శక్తి ప్రపంచానికి తెలిసింది. ఇదే సమయంలో మిత్రులు ఎవరో.. శత్రువులు ఎవరో భారత్‌కు అర్థమైంది. మన చుట్టూనే శత్రువులు ఉన్నారని గుర్తించిన భారత్.. ఆయుధాల తయారీపై దృష్టి పెట్టింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో సరికొత్త టెక్నాలజీతో ఆయుధాలు రూపొందిస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో కీలకపాత్ర పోషించిన బ్రహ్మోస్ క్షిపణిని మరింత శక్తివంతంగా మారుతోంది. శబ్ద వేగాన్ని మించిపోయే బలమైన సూపర్‌సోనిక్ మిసైల్ ఇది. శత్రు శిబిరాలను క్షణాల్లో ధ్వంసం చేసే దీనిది ప్రత్యేకత. ఇప్పుడు భారత రక్షణ శాస్త్రవేత్తలు దాని దూరప్రయాణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దిశలో ముందుకెళుతున్నారు. ప్రస్తుతం ఉన్న 450 కిలోమీటర్ల పరిధిని 800 కిలోమీటర్లకు విస్తరించేందుకు పరీక్షలు జరుగుతున్నాయి. కొత్త వేరియంట్‌ను 2027 నాటికి సైనిక వినియోగంలోకి తెచ్చేలా ఏర్పాట్లు సాగుతున్నాయి. దాదాపు అన్ని హార్డ్‌వేర్ అప్‌గ్రేడ్లు పూర్తయి, ఇప్పుడు ఎలక్ట్రానిక్ నావిగేషన్ సిస్టమ్ పరీక్షల దశలో ఉంది. ఈ పరీక్షలు విజయవంతమైతే, బ్రహ్మోస్ ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన ఎయిర్?టు?సర్ఫేస్ ఆయుధాలలో ఒకటిగా మరింత స్థానం సంపాదిస్తుంది.సముద్ర ఆధారిత బ్రహ్మోస్ వెర్షన్‌తో మొదట ఈ సాంకేతిక రూపాంతరం మొదలుకానుంది. నౌకాదళానికి ఉపయోగించే ఫైర్ కంట్రోల్ సిస్టమ్, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ఆధారంగా రేంజ్ పెంపు సాధ్యమవుతుందని రక్షణ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆర్మీ వేరియంట్‌ను తరువాత, చివరగా వాయుసేనకు అనువైన మోడల్‌ను అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఇదే సమయానికి ఆయుధ మోడ్యూల్‌లో పెద్దగా మార్పులు చేయకుండా సామర్థ్యం పెంపు సాధనమే ప్రధాన లక్ష్యంగా ఉంది.ఇక గగనతలంలో భవిష్యత్ యుద్ధానికి సిద్ధమవుతూ, "అస్త్ర" సిరీస్ క్షిపణుల శక్తివృద్ధి వేగంగా సాగుతోంది. అస్త్ర మార్క్?2 పనితీరును 160 నుంచి?280 కిలోమీటర్ల దూరం వరకు విస్తరించనున్నారు. కొత్త రామ్‌జెట్ ఇంజిన్‌తో నిర్మితమవుతున్న అస్త్ర మార్క్?3 350 కిలోమీటర్ల రేంజ్ కలిగి ఉండనుంది. ఈ క్షిపణులు బియాండ్ విజువల్ రేంజ్ యుద్ధ పరిస్థితుల్లో కీలక పాత్ర పోషించనున్నాయి. భారత వాయుసేన, సుఖోయ్?30 ఎంకెఐ, తేజస్ యుద్ధవిమానాల్లో వీటిని అమర్చే ప్రణాళికలో ఉంది.ఈ కొత్త పరిణామాలతో భారత్‌కి విదేశీ దిగుమతులపై ఆధారపడే అవసరం తగ్గనుంది. రష్యా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్‌ల వంటి దేశాల నుంచి బీవీఆర్ ఆయుధాల దిగుమతి తగ్గి, స్వదేశీ అభివృద్ధికి బలం చేకూరుతుంది. దీని వల్ల భారత్ 'రక్షణాత్మక స్వయం సమృద్ధి' దిశగా మరొక అడుగు ముందుకేసినట్లవుతుంది.ఈ మధ్య అమెరికా అండ చూసుకొని పాకిస్తాన్ రెచ్చిపోతుంది. పాకిస్తాన్ దేశంలో విస్తారమైన వనరులను అమెరికా కంపెనీలకు కట్టబెట్టడం ఇటీవల విజయవంతంగా పూర్తయింది. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఇటీవల అమెరికాలో పర్యటించారు. ఆ సమయంలో పాకిస్తాన్ దేశంలో లభ్యమవుతున్న అరుదైన వనరులను తవ్వే బాధ్యత అమెరికా కంపెనీలకు అప్పగిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అందువల్లే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆయనతో లంచ్ చేశారు. శ్వేత సౌధంలో ఏకాంతంగా మాట్లాడారు. ఆ తర్వాత పాకిస్తాన్ దేశాన్ని గొప్పగా కీర్తించారు. అమెరికా కంపెనీలు పాకిస్తాన్ దేశంలో అడుగుపెడితే చెప్పుకోవడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే సామ్రాజ్యవాదానికి అమెరికా బలమైన ఉదాహరణ. అటువంటి అమెరికా పాకిస్తాన్లో అడుగుపెడితే.. ఏ ఒక్క సహజ వనరును కూడా వదిలిపెట్టకుండా తవ్వుకొని తీసుకెళ్తుంది. ఇంత బిచ్చం మొహం మీద వేసినట్టు.. పాకిస్తాన్ చేతిలో చిల్లర వేస్తుంది.అమెరికా కంపెనీలు వస్తుండడం.. ట్రంప్ నుంచి బలమైన వర్తమానం అందడంతో పాకిస్తాన్ ఆనందానికి అవధులు లేవు. అందువల్లే మనతో యుద్ధం చేస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. న్యూక్లియర్ బాంబులు ఉన్నాయని.. తమను రెచ్చగొడితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరిస్తోంది. అంతేకాదు సింధు నది మీద భారత్ కడుతున్న ప్రాజెక్టులను నేలమట్టం చేస్తామని వార్నింగులు కూడా ఇస్తోంది.. వీటికి సరైన స్థాయిలోనే భారత్ బదులు చెప్పింది. తిక్క తిక్క వేషాలు వేస్తే తోకలు కత్తరిస్తామని హెచ్చరించి. ఇంకోసారి ఇలాంటి లేకి మాటలు మాట్లాడితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని గట్టి స్వరంతోనే కౌంటర్ ఇచ్చింది. అయితే ఇప్పుడు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాకిస్తాన్ కు మరోసారి గట్టి హెచ్చరికలు పంపారు. ఈసారి ఏకంగా భస్మీ పటలం చేస్తామని డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో రూపొందించిన తొలి విడత బ్రహ్మోస్ మిసైల్స్ ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. "పాకిస్తాన్లోని ప్రతి అంగుళం మా బ్రహ్మోస్ మిసైల్స్ రేంజ్ లోనే ఉంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా బ్రహ్మోస్ రేంజ్ ఏమిటో ప్రపంచానికి తెలిసింది. ఆపరేషన్ సిందూర్ అనేది ట్రైలర్ మాత్రమే. దానిద్వారా మన శత్రువుకు సత్తా ఏమిటో పరిణామాలు వేరే విధంగా ఉంటాయని" కేంద్ర రక్షణ శాఖ మంత్రి హెచ్చరించారు .కేంద్ర రక్షణ శాఖ మంత్రి చేసిన హెచ్చరికల నేపథ్యంలో పాకిస్తాన్ మరో షాక్ తప్పదా అనే వార్తలు వినిపిస్తున్నాయి.

# మిశ్రమ పంటలు ప్రోత్సహించాలి

**పంట నష్ట నివారణ చర్యలు తీసుకోవాలి**
**వలసల నివారణకు చర్యలు తీసుకోవాలి**
**వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**





కర్నూలు , అక్టోబర్ 21 (శ్రీచక్ర): జిల్లాలో మిశ్రమ పంటలను ప్రోత్సహించాలని , పంట నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని , వలసలు నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంకాలం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ అనుబంధ శాఖల సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి నిర్వహించి సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఉల్లి ,టమోటా ,పత్తి , మిరప ,శనగ మొదలగు పంటలను ఈ సంవత్సరం ఖరీఫ్ మరియు రబీలో ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు , ఒక ఎకరా కు ఎంత దిగుబడి వస్తుంది , రైతుకు ఎంత ఖర్చు అవుతుంది , గిట్టుబాటు ధర ఎంత వస్తుంది , ఏ విధంగా పంట నష్టం జరుగుతుంది పంట నష్ట కు నివారణ చర్యలు , పంటలు నిల్వ చేసుకోవడానికి అవసరమైన గిడ్డంగులు ఏర్పాటు , వాతావరణ పరిస్థితులు మొదలగు విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు , ఈ సందర్భంగా మిశ్రమ పంటలు వేసే విధంగా రైతులను ప్రోత్సహించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులను నిర్ణిత సమయంలోనే పంటలు వేసుకునే విధంగా అవగాహన పరచాలని , పంట మార్పిడి , మిశ్రమ పంటలు వేయడం వల్ల రైతులు నష్టపోరన్న విషయాన్ని వారికి ఆదర్శ రైతులు , రైతు సేవా కేంద్రాలు మరియు ఎఫ్.పి.ఓ ల ద్వారా తెలియజేసి వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి పంటకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునే విధంగా చర్యలు సిద్ధం చేసుకుని ఉండాలని అధిక వర్షాల వలన మరియు వర్షాభావం వలన జాగ్రత్తలు పాటించి ఎటువంటి పరిస్థితుల్లోనూ పంట నష్టాలు జరగకూడదని రైతులకు గిట్టుబాటు ధరలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఉల్లి ప్రాసెసింగ్ మరియు టమాటో ప్రాసెసింగ్ యూనిట్లను పెంచే చర్యలు తీసుకోవాలని , స్వయం సహాయక సంఘాల మహిళలకు మరియు రైతులకు మేకలు , గొర్రెలు , గేదల కు రుణ సౌకర్యం కల్పించి , పాల ఉత్పత్తి జరిగే లాగా చర్యలు తీసుకొని వాటి ద్వారా వారికి ఆదాయం సమకూర్చే చర్యలు తీసుకోవాలని ఆ విధంగా చేయడం వలన వారిని వలసలకు పోకుండా ఆపాలని , వారి పిల్లల చదువులు ఆగిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి ఆర్ డి ఎ పిడి రమణారెడ్డి , డ్వామా పీడీ వెంకటరమణయ్య , పశుసంవర్ధక శాఖ జెడి శ్రీనివాసులు హార్టికల్చర్ ఏడి రాజ కృష్ణారెడ్డి , సెరికల్చర్ ఏడి ఆంజనేయులు , మార్క్ఫెడ్ డిఎం గద్వాల రాజు , మార్కెట్ యార్డ్ ఏడి నారాయణమూర్తి , ఫిషరీస్ డిడి రంగనాథరావు , అగ్రికల్చర్ ఏడి రాజశేఖర్ , నాబార్డ్ మేనేజర్ సుబ్బారెడ్డి , ఎల్డియం రామచంద్ర రావు మొదలగువారు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్న అధికారులు

**-సరైన సమాచారం ఇవ్వని రెవిన్యూ అధికారుల పై అప్పీల్**
**-ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా లీగల్ సెల్ సలహాదారులు విజయకుమార్**



మంత్రాలయం , అక్టోబర్ 21,(శ్రీచక్ర) : సమాచార హక్కు చట్టానికి కొంతమంది అధికారులు తూట్లు పొడుస్తున్నారని ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా లీగల్ సెల్ సలహాదారులు విజయకుమార్ మండిపడ్డారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత నెలలో భూ రీసర్వే ,ఇతర సమస్యలు పై ,ఆర్టీఐ ద్వారా మంత్రాలయం తహశీల్దార్ పౌర సమాచారం అధికారికి సమాచారం కోరగా దీనిపై పూర్తి సమాచారం వివరాలు అధికారులు ఇవ్వలేదన్నారు. గత మూడు రోజుల క్రితం గ్రామ వీఆర్వో ద్వారా సమాచారం అందించారన్నారు. అందులో ఆయన అడిగిన సమాచారానికి అసంపూర్తి సమాచారము ఇచ్చారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2005 లోపౌరులకు సమాచారం అడిగే హక్కు కల్పించిందని, అదే చట్టముగ రూపకల్పన చేశారని అయితే కొంత మంది అధికారులు నిర్లక్ష్యం ,అవగాహన లోపంతో సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆయన తెలిపారు. సరైన సమాచారం, ఇవ్వనందుకు ఆదోని ఇన్చార్జి సబ్ కలెక్టర్ కు మొదటి అప్పిల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆర్థికంగా వెనకబడిన నాలుగు కుటుంబాలకు ఆర్థిక చేయూత








కోట అక్టోబర్ 21 (శ్రీచక్ర) : తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి,హైమావతమ్మ దంపతుల ఆర్థిక సౌజన్యంతో నాలుగు పేద కుటుంబాలకు 55వేల రూపాయలను మాజీ సొసైటీ చైర్మన్,ఆలయ ధర్మకర్త కొడవలూరు దామోదర్ రెడ్డి ఆన్ లైన్ ద్వారా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దామోదరరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతమే కాకుండా చెన్నైకి చెందిన సుమతమ్మ,పల్నాడు జిల్లాకు చెందిన అగ్నిహోత్రం సువర్ణ లక్ష్మి,కృష్ణా జిల్లాకు చెందిన వినుకొండ విజయ రామాచార్యులు,నెల్లూరు జిల్లాకు చెందిన ఉదయగిరి గోపికృష్ణ లకు 55వేల రూపాయలను దాతల ద్వారా ఈరోజు అందజేయడం చాలా సంతోషమన్నారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులను,దాతలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామసేన అధ్యక్ష,కార్యదర్శులు కొడవలూరు హరీష్ రెడ్డి,పోలిపాటి శివకుమార్,వంశీ,వినయ్,సంస్థ ప్రతినిధి దీవి.అనంతబాబు,తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వల్ల మిరప పంటలకు తెగుళ్లు సోకడంతో ట్రాక్టర్ తో దున్నేస్తున్న అన్నదాతలు,




ఎమ్మిగనూరు, అక్టోబర్, 21 (శ్రీ చక్ర):– పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవడి గ్రామంలో రెండు ఎకరాల పొలంలో మిర్చి పంటను సాగు చేశారు. ఇప్పటివరకు ఆ రెండు ఎకరాలకు పెట్టుబడి 40 వేల రూపాయల దాకా పెట్టుబడి పెట్టి పూర్తిగా మిరప పంటకు గజ్జి ముడత, వైరస్, దోమపోటు అధికంగా ఉండడంతో భారీగా పిచికారి మందులు కొట్టిన కూడా ఫలితం లేకపోవడంతో చేసేదేమీ లేక జాలవడి గ్రామానికి చెందిన కురువ ఈరన్న అనే రైతు తన రెండు ఎకరాల మిర్చి పంటను ట్రాక్టర్ తో దున్నేశాడు. పత్తి,మిర్చి పంటలకు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావడం లేదంటూ జాలవడి గ్రామానికి చెందిన రైతు కే. ఈరన్న ''శ్రీ చక్ర'' ప్రతినిధితో తవం ఆవేదనను వెలిబుచ్చారు.అధిక వర్షాల వల్ల పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావడం లేదంటూ అన్నదాతలు లబోదిబోమంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు అన్నదాతలకు ఒక్క రూపాయి కూడా పంట నష్ట పరిహారం మంజూరు చేయలేదని అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దకడబూరు మండలంలోని అధిక వర్షాల వల్ల పత్తి, మిర్చి పంటలు పూర్తిగా దెబ్బ తినడంతో అన్నదాతలు చేసేదేమి లేక మేము తీవ్రంగా నష్టపోయామని అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దకడబూరు మండలంలోని జాలవడి గ్రామంలో తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలు మాత్రం ఇప్పటికే చాలామంది కర్ణాటక,తెలంగాణ ప్రాంతాలకు పిల్లాపాపలతో వలస వెళ్లడం జరిగినది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ గాను అన్నదాతలను ఆదుకున్న దాఖలాలు లేవని అన్నదాతలు,మహిళలు, రైతు కూలీ సంఘం నాయకులు, ఆయా పార్టీల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా ఎంపిటీసీ మొబీన్ బాష జన్మదిన వేడుకలు



కోట అక్టోబర్ 21 (శ్రీ చక్ర): కోట పట్టణంలో బాంబే కట్ పీషెస్ అధినేత,ఎంపిటీసీ షేక్ మొభీన్ బాష జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మొభీన్ బాష కు అభిమానులు,పలువురు వ్యాపారులు సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కోట బజారులో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అభిమానులు తెచ్చిన కేక్ ను వారితో కలిసి మోబిన్ భాష కట్ చేశారు.నిత్యం ప్రజా సేవలో ఉండే మోబిన్ భాష రాజకీయాల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు కోరారు.అదేవిధంగా గూడూరు డివిజన్ పరిధిలో ఉన్న కోట,చిట్టమూరు,వాకాడు, చిల్లకూరు పరిధిలో ఉండే అభిమానులు మొభీన్ బాషా కు ఫోన్లో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా మాజీ ఎంపీ పాటూరి రాజగోపాల్ నాయుడు 28వ వర్ధంతి



తవణంపల్లి,అక్టోబర్ 21(శ్రీచక్ర)చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం దిగువమాఘం గ్రామంలో మాజీ ఎంపీ పాటూరు రాజగోపాల్ నాయుడు 28వ వర్ధంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా అమర రాజా వ్యవస్థాపక చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు,మాజీ మంత్రివర్యులు గల్లా అరుణ కుమారి, అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. రమాదేవి, అమర రాజా కంపెనీ చైర్మన్ గల్లా జయదేవ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమాదిత్య గౌరినేని రాజన్న మెమోరియల్ పార్క్ వద్ద రాజగోపాల్ నాయుడు విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దిగువమాఘం సర్పంచ్ గోపి , మాజీ సర్పంచ్ కుమార్ నాయుడు,రాజన్న ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాళ్లపల్లి, యల్లంపల్లి సురేష్, అలాగే గల్లా కుటుంబ అభిమానులు, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాతూరు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

పెద్దకడబూరు,అక్టోబర్21,( శ్రీ చక్ర ):కార్తీక మాస అమావాస్యను పురస్కరించుకొని మండల కేంద్రమైన పెద్దకడబూ రు గ్రామ శివారు కొండల్లో వెలిసినశ్రీ పాతూరు ఆంజనేయ స్వామికి మంగళవారం ఆలయ పూజారులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఉదయం నుండే స్వాముల వారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, ఆకు పూజ,మహా మంగళ హారతి వంటి ప్రత్యేక పూజలను ఆలయ పూజారి, భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసం మొదటి వారం కావడంతో స్వాముల వారి దర్శనార్థం మండలంలోని ఆయా గ్రామాల భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారని తెలిపారు. హాజరైన భక్తులకు, ప్రజలకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. సాయంకాలం స్వాములు వారి ఆలయం నందు 108 జ్యోతులను వెలిగించడం జరిగిందన్నారు. రాత్రి సమయాన స్వాములవారి ఆలయం నందు భజన కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగిందని ఆలయ పెద్దలు, పూజారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు, పూజారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పట్టణంలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్కరణ ర్యాలీ.జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం అక్టోబర్ 21 శ్రీ చక్రమార్కాపురం పోలీసుఅమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో పోలీసులు విద్యార్థులు తో ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డీఎస్పీ నాగరాజు, బీజేపీ ఇంచార్జి కృష్ణారావు,ఏ.ఎం.సి.చైర్మన్ వెంకట రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి నాలుగు మాడవీధుల్లో గుండా వెళ్ళి కంభం సెంటర్ లో మానవహారం నిర్వహించారు.

## నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయండి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, అక్టోబర్ 21 (శ్రీచక్ర): నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఏపిఐఐసి జెడ్ఎమ్ ను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఏపిఐఐసి ప్రాజెక్టులు, భూసేకరణ అంశాలపై కలెక్టర్ ఏపిఐఐసి, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు...ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా పైప్ లైన్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న 3 కిలోమీటర్ల ఉన్న భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎమ్ఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటుకు సంబంధించి అడ్వాన్స్ పొజిషన్ కొరకు గాను ఫైల్ సర్కులేషన్ చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు... డ్రోన్ సిటీ కి సంబంధించి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి పెగ్ మార్కింగ్ చేయాలని కలెక్టర్ ఏపిఐఐసి జెడ్ఎమ్ ను ఆదేశించారు...ఇతర ప్రాజెక్టులకు సంబంధించి కూడా పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపిఐఐసి జెడ్ ఎం మధుసూదన్ రెడ్డి, సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీరాముడి ఔదార్యం యావత్ప్రపంచానికి ఆదర్శం

**తూడిచెర్లలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు**

**తితిదే డాక్టర్ మల్లు వేంకటరెడ్డి**



జూపాడుబంగ్లా, అక్టోబర్ 21 (శ్రీచక్ర): శ్రీరాముడి ఔదార్యం యావత్ప్రపంచానికి ఆదర్శమని, శ్రీరాముడు చూపించిన కరుణ, దాతృత్వం, క్షమాగుణం, అసూయ లేనితనం, సకల ప్రాణుల హితాన్నికోరే గుణం, మానవులపైనే కాక పశుపక్షాదులపై దయ కలిగి ఉండడం, ఇతరులు చేసిన ఉపకారాన్ని గుర్తించడం మొదలైన గుణాలు మానవజాతి మనుగడకు అవసరమైన గుణాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, తూడిచెర్ల గ్రామంలోని శ్రీ రామాలయం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు ప్రారంభో ఉపన్యాసం చేశారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, ధర్మప్రచారకులు జయదేవానంద స్వామి శ్రీమద్రామాయణంపై చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండు బాల మద్దిలేటి, పారిశ్రామికవేత్త బి.పద్మనాభయ్య, తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు పి. రామచంద్రుడు, డి. సుధాకర్, ఎన్. రాముడు, బాలకృష్ణ, ఉప సర్పంచ్ కె.చెన్నారెడ్డి, కెగోపాల్‌రెడ్డి, డి. చిన్న నరసిహులు, కుమ్మరి మధుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమావాస్య కావడం వల్ల భక్తాదులందరికి భక్ష భోజనాలు ఏర్పాటు చేశారు.



# పోలీసు అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులు

**రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్**

**విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం**

**దేశ, రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణలో (01.09.2024 నుండి 31.08.2025) ప్రాణ త్యాగాలు చేసి అమరులైన 191 మంది పోలీసులకు ఘన నివాళి**









కర్నూలు, అక్టోబర్ 21 (శ్రీచక్ర): విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం మన భాద్యత , వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ లు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంధర్బంగా మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పెరేడ్ నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి , జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్ స్మృతి పరేడ్ కు హాజరై, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందన్నారన్నారు. 01.09.2024 నుండి 31.08.2025 నాటికి భారత దేశ వ్యాప్తంగా 191 మంది పోలీసులు వీరమరణం పొందారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఈ సంవత్సరం 5 మంది ప్రాణ త్యాగాలు చేశారన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసులు కుటుంబాలకు దూరంగా ఉంటూ వారు చేసే ప్రాణా త్యాగాలు మన గుండెల్లో నిలిచిపోతాయన్నారు. పోలీసులు శాంతిభద్రతలు కాపాడుతూ, నిజాయితీగా పని చేస్తూ , నేరాలు జరగకుండా, ప్రజలకు రక్షణ గా నిలుస్తున్నారన్నారు. దేశంలో, మన రాష్ట్ర ప్రభుత్వనీ పోలీసింగ్ లో ఎన్నో మార్పులు తీసుకొచ్చిందన్నారు. పోలీసులు నూతన టెక్నాలజీతో ముందుకు వెళుతున్నారన్నారు. అమరవీరుల త్యాగాలను ఎప్పటికి మరచిపోలేమన్నారు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి మాట్లాడుతూ దేశంలో ఆగస్టు 15 , జనవరి 26 లను ఆ రెండు రోజులను అందరూ ఏ విధంగా గుర్తుంచుకుంటారో అక్టోబర్ 21 వ తేదీని పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా గుర్తుంచుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం అంతకంటే ఏ త్యాగం లేదన్నారు. ఏ సంఘటన జరిగినా గుర్తుకొ చ్చేది మొదటగా పోలీసులే అని , రోడ్డు ప్రమాదాలు, ఫైర్, ఏదైనా ప్రాణ నష్టం జరిగినప్పుడు వెంటనే స్పందించేది పోలీసులేనన్నారు. మానవ జీవనంలో పోలీసు వ్యవస్థ ఒక భాగంగా మారిందన్నారు. పోలీసుల అమరవీరుల త్యాగాలను గుర్తుంచుకోవడం మన బాధ్యత అన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ 1959 సంవత్సరం అక్టోబరు 21 వ తేదీన భారత్ – చైనా సరిహద్దు లధఖ్లోని హాట్ స్ప్రింగ్ వద్ద పోలీసు పెట్రోలింగ్ పహారాలో ఉన్నటువంటి 10 మంది సీఆర్పీఎఫ్ జవానుల పై శత్రువులు దాడి చేయగా, ధైర్యసాహసాలతో వారి పై ప్రతి దాడి చేస్తూ పోరాడి వీరమరణం పొందారన్నారు. స్వాతంత్ర్యం తరువాత దేశభద్రత కోసం పోలీసులు ప్రాణాలు అర్పిం చిన మొట్టమొదటి సంఘటన అన్నారు. దేశ భద్రతకు సరిహద్దు ల్లో ఆర్మీ జవాన్లు ఎక్కువగా ప్రాణ త్యాగాలు చేస్తున్నారన్నారు. దేశ, రాష్ట్ర అంతర్గత శాంతి భద్రత , కమ్యూనలిజం, నక్సలిజంకు వ్యతిరేకంగా పోరాడుతూ రాత్రి, పగలు విధి నిర్వహణలో ఏపీ , సెంట్రల్ , గ్రేహౌండ్స్ పోలీసులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.దేశ వ్యాప్తంగా అమరవీరుల దినోత్సం ను ఈ రోజు జరుపుకుంటూ అమరవీరులకు శ్రద్ధాంజలి నిర్వహిస్తున్నామన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటున్నామన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించడం మరియు వారి కష్టాలకు అండగా నిలబడుతున్నామన్నారు. దేశ రక్షణ , శాంతిభద్రతలు కాపాడడంలో పోలీసుల ప్రాణ త్యాగాల సేవలు ఎంతో అమోఘమైనవన్నారు. జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ మాట్లాడుతూ అన్ని వ్యవస్థల కంటే పోలీసు వ్యవస్థలో పని చేయడం చాలా కష్టతరమన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు, వివిఐపిలు, ఉత్సవాలు, పండుగలు, వివిధ రకాల బందోబస్తులు నిర్వహిస్తుంటారన్నారు. ప్రజల, ధన, మాన , ప్రాణాలను కాపాడడంలో ఎటువంటి సంకోచం లేకుండా పోలీసులు ముందుకు వెళతారన్నారు. అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, అమరులకు నివాళులు అర్పించడం మనందరి భాధ్యత అన్నారు. అనంతరం దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 191 మంది పోలీసుల పేర్లను అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా గారు చదివి వినిపించారు. వారందరికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. అమర వీరుల (యుడి వెంకటేశ్వర్లు, అబ్దుల్ కరీం, కె. రాముడు) కుటుంబాల వారిని శాలువ, పూల మాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ ఎం. మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్ , ఉపేంద్రబాబు, పోలీసు వేల్ఫేర్ డాక్టర్ శ్రీమతి స్రవంతి, సిఐలు, ఆర్ ఐలు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు,ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది, పోలీసు అమరవీరుల కుటుంబాల వారు పాల్గొన్నారు.

# టీజీ నివాసంలో ఘనంగా దీపావళి వేడుకలు





కర్నూలు, అక్టోబర్ 21 (శ్రీచక్ర): నగరంలోని సంకల్ బాగ్ లో ఉన్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ నివాసంలో దీపావళి పర్వదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ లతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తమ నివాసంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణసంచా కాల్చి సందడి చేశారు. దీపావళి వేడుకల నేపథ్యంలో వారి నివాసం సందడిగా మారింది. ప్రత్యేక దీపా అలంకరణలతో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ నివాసం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకల్లో వారి కుటుంబ సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని దీపావళి వేడుకలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఈ దీపావళి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. దీపావళి వేడుకలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకోవడం జరుగుతుందని వివరించారు. అమెరికా అధ్యక్షుడు నివాసంతో పాటు లండన్, ముస్లిం దేశమైన ఇండోనేషియాలో కూడా దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారని వెల్లడించారు. ఈ దీపావళి వెలుగులు ప్రజల జీవితంలో వెలుగుల నింపాలని ఆయన కోరారు. చెడు పై మంచి సాధించిన విజయానికి నిదర్శనంగా దీపావళి పర్వదినాన్ని జరుపుకోవడం జరుగుతుందని వివరించారు. అనంతరం రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూల్ లో పర్యటనకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ వచ్చినప్పటి నుంచి దీపావళి వేడుకలు మొదలయ్యాయని వివరించారు. ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న జీఎస్టీ సంస్కరణల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఆర్థిక ఉపశమనం కలుగుతుందని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణల వల్ల అంతిమంగా లాభపడేది ప్రజలు అని ఆయన వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోని విశాఖపట్నంలో ఒక లక్ష 30 వేల కోట్ల రూపాయల వ్యయంతో గూగుల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డాటా బేస్ సెంటర్ ఏర్పాటు చేస్తుందని వివరించారు. దీంతో విశాఖపట్నం గురించి ప్రపంచవ్యాప్తంగా తెలిసిపోయిందని తెలియజేశారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు చిరునామాగా మారుతుందని ఆయన వెల్లడించారు. ఇక కర్నూలు విషయానికొస్తే కర్నూలు పారిశ్రామిక వార్డులో ఇప్పటికే 10,000 కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించి కన్ఫర్మేషన్ అయిందని, రానున్న రోజుల్లో మరో 20 నుంచి 30 వేల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లాంటి విజనరీ లీడర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. దీపావళి వేడుకలను కూడా పక్కనపెట్టి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనలో ప్రజల కోసం కృషి చేస్తున్నారని, గతంలో దసరా పర్వదినం సందర్భంగా తన స్థానికంగా ఉండకుండా జపాన్ పర్యటనకు వెళ్లి పెట్టుబడుల కోసం కృషి చేశానని వెల్లడించారు.

## బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు పంపిణీ,



ఎమ్మిగనూరు, అక్టోబర్, 21 (శ్రీ చక్ర):– ఎమ్మిగనూరు పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన 26 మంది బాధితులకు 9 లక్షల,68,000 వేల రూపాయల చెక్కులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇప్పటివరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని 122 మంది (రోగులు)బాధితులు ఒక కోటి 12 లక్షల రూపాయల విలువైన చెక్కులను ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసినట్లు ఎమ్మెల్యే బివి. జయ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంట్లో దీపావళి సందడి



మంత్రాలయం , అక్టోబర్ 21,(శ్రీచక్ర) : మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలో మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఇంట్లో దీపావళి సందడి నెలకొంది. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , కుటుంబ సభ్యులు ,కాచాపురం సర్పంచ్ వై. జయమ్మ , డాక్టర్స్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు ధశరథ రెడ్డి లు బాణాసంచా కాలుస్తూ దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ద్రాక్షారామం కార్తీకమాసం ఏర్పాట్లపై మంత్రి సుభాష్ సమీక్ష, భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశాలు





రామచంద్రపురం, అక్టోబర్ 21( శ్రీచక్ర)దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానములో కార్తీక మాసం ఏర్పాట్ల పై పోలీస్, రెవెన్యూ, పంచాయతీ, ఇతర శాఖల అధికారులతో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కార్తీక మాసంలో బక్షుల తాకిడి పెరిగే అవకాశాలు ఉన్నందున తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఇబ్బంది పడకుండా మంచినీళ్లు, మజ్జిగ సదుపాయం, చిన్నపిల్లలకు పాలు ఇచ్చే ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఎండ తగలకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు, భద్రత దృశ్య తగు ఏర్పాట్లు చేయాలని మంత్రి సుభాష్ తగు ఆదేశాలు జారీ చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల సమన్వయంతో కార్తీక మాసం ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్, దేవాలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిని అల్లు వెంకట దుర్గా భవాని, ద్రాక్షారామం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ,కూటమి పార్టీ నాయకులు, అర్చకులు, వివిధ శాఖల అధికారులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ..



జీలుగుమిల్లి అక్టోబర్ 21 (శ్రీ చక్ర)...వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో పేద ప్రజలు కి అండగా అందవలసిన ప్రభుత్వ పథకాలు కూటమి ప్రభుత్వంలో అందటం లేదని తెల్లం బాలరాజు తెలియజేశారు పేద ప్రజలు అందవలసిన విద్య వైద్యం అనేది రాష్ట్రంలో కరువైందని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుందని ఈ కల్తీ మద్యం వల్ల ఎంతోమంది అమాయకులు చనిపోతున్నారు అని రాష్ట్రం లో కబ్జాలు దౌర్జన్యాలు అనేవి విపరీతంగా పెరిగిపోయింది అని ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి.. ప్రజలు అండగా ఉండవలసిన ప్రభుత్వం నిమ్మకు నీరుతున్నట్టు చూస్తుంది అని పేదవాడికి అందవలసిన మెడికల్ కాలేజ్ లు విద్య అనేది ప్రైవేటీకరణ చేయడం చాలా బాధాకరమని తెలియజేశారు .ఈ ప్రైవేట్ కరణం చేయడం అనేది వెనక్కి తీసుకునే అంతవరకు మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారి పిలుపుమేరకు గ్రామస్థాయి నుంచి , నియోజకవర్గ స్థాయి నుంచి , జిల్లా స్థాయి నుంచి, రాష్ట్ర స్థాయి నుంచి, ఈ కోటి సంతకాల సేకరణ చేపట్టి ప్రజల తరపున పోరాడి గవర్నర్ కి అందజేస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్ , జడ్పిటిసి మల్లనీ వసంత రావు. వైస్ ఎంపీపీ సోమ గాని శ్రీను , సెకండ్ వైస్ ఎంపీ ఉప్పల లలిత కుమారి పార్టీ ప్రెసిడెంట్ ఉప్పల రామ్ పండు .జిల్లా సెక్రెటరీ బోధ శ్రీనివాస్ రెడ్డి .నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరి టోనీ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంతు వెంకట్ , గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ములకాల బాబు , ఆకుల రవి, సత్తిబాబు, గ్రామ స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వైభవంగా ఏకం,లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీపలక్ష్మీ పూజలు



వరదయ్యపాలెం, అక్టోబర్ 21(శ్రీచక్ర): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని వరదయ్యపాలెం,గోవర్ధనపురం, బిల్వ (లోకా ఫౌండేషన్ కార్యాలయం)లోని ధ్యాన మందిరం లో అక్టోబర్ 21 మంగళవారంసాయంత్రం శ్రీదీపలక్ష్మి పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమం లో 108 ప్రమిదలను దీపలక్ష్మికి ప్రతీకగా ఉపయోగించి పూజలు జరిపారు.దీపలక్ష్మి పూజ చేయడం వల్ల అదృష్టం, ఐశ్వర్యం, విజయం, ఆరోగ్యం వంటివి లభిస్తుందని,ఈ పూజ ద్వారా లక్ష్మీదేవి కటాక్షం లభించి, ఆర్థిక సమస్యలు తొలగి ఇంట్లో సుఖ సంతోషాలు వెల్లువిరుస్తాయని,అలాగే, ప్రతికూల శక్తులను తొలగి శాంతి, శ్రేయస్సు కలుగుతుందని పౌరోహితులు మధుసూదన్ రావు అన్నారు.అధ్యాత్మిక కార్యక్రమ కో ఆర్డినేటర్ బొప్పన రమేష్ మాట్లాడుతూ దీప లక్ష్మి పూజ వల్ల కలిగే ప్రయోజనాలు తెలుపుతూ ధన, ధాన్యాసమృద్ధి,వ్యక్తిగత జీవితంలో విజయం,వృత్తిలో అభివృద్ధి కలిగేందుకు,మంచి ఆరోగ్యం,సమస్త శ్రేయస్సు కొఱకు పూజ నర్వహించడమైనదని, వరదయ్యపాలెం,పరిసర గ్రామ ప్రజలు శ్రీ దీపలక్ష్మి పూజలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం, కరుణాకటాక్షములు పొంది,తీర్థ ప్రసాదాలు స్వీకరించందుకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆచార్య ఆనందగిరిజి,లక్ష్మి జి,అరుణ్ జి,ఢిల్లీ ప్రకాష్,వాసుదేవ,గుత్తి త్యాగరాజు,కళ్యాణి, పద్మావతి,లత,శరత్,చందు, నాని,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం సమస్యలపై ఆర్ డి ఓ కు వినతిపత్రం సమర్పించిన డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు



సూళ్లూరుపేట,అక్టోబర్ 21(శ్రీచక్ర): సూళ్లూరుపేట ఎంపీడీఓ సమావేశ మందిరం నందు ఆర్ డి ఓ కిరణ్మయి అధ్యక్షతన డీవీఎంసీ సమావేశం నిర్వహించారు.నాయుడు పేట డీఎస్పీ,సత్యవేడు సీఐ మురళీ,సూళ్లూరుపేట సీఐ లు, వరదయ్యపాలెం తహసీల్దార్ సుధీర్ రెడ్డి ,సత్యవేడు తహసీల్దార్ రాజశేఖర్,తడ, దొరవారి సత్రం,సూళ్లూరుపేట తహసీల్దార్లు, ఎంపీడీఓ లు,బివెన్కె ఎస్ ఐ హరి ప్రసాద్,పలువురు పాల్గొన్నారు.పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ కార్యక్రమంను నాయుడు పేట డిఎస్పిప్రారంభిం చారు.సమాజంలోని మౌలిక సమస్యల పరిష్కారం కోసం అధికారులతో సమన్వయంతో పనిచేయాలనే అంకితభావం కలిగిన డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సభ్యులు తమ చైతన్యాన్ని మళ్లీ చాటారు.డీవీఎంసీ సభ్యునిగా అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకు, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి అదిమూలంకు గుత్తి త్యాగరాజు ధన్యవాదములు తెలిపారు.సమావేశం సందర్భంగా డీవీఎంసీ సభ్యుడు గుత్తి త్యాగరాజు,ఆర్డీఓ కిరణ్మయి కు వినతిపత్రం సమర్పించారు. ఇందులో ఎస్సీ,ఎస్టీ వర్గాలు ఎదుర్కొంటున్న,పలుసమస్యలు వివరంగా ప్రస్తావించారు.ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తున్న రేషన్ సమస్యలు, భూ వివాదాలు, ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు, ఇంటి పట్టాల పంపిణీ ఆలస్యం, పరిశుభ్రత ? పారిశుద్ధ్యం లోపాలు, వీధి దీపాల నిర్వీర్యం, త్రాగునీటి సమస్యలు వంటి అంశాలపై ఆయన దృష్టి సారించారు.అలాగే కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వలస కార్మికుల సంక్షేమం పై ప్రత్యేకంగా చర్చిస్తూ,వారికి సమయానికి జీతాలు, పే స్లిప్‌లు, రవాణా సౌకర్యం, భద్రతా చర్యలు నిర్ధారించాలని కోరారు.ఈ సమావేశం ద్వారా ప్రజల సమస్యలపై గళం వినిపిస్తూ, వ్యవస్థలో బాధ్యతను పెంపొందించడంలో డీవీఎంసీ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాస్వామ్యానికి బలం–అదే విజిలెన్స్ కమిటీ ఉద్దేశ్యం అని డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు తెలిపారు.

## కోటి సంతకాల సేకరణతో సర్కార్ దిగొచ్చేలా చేద్దాం

### వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌసమయిద్దిన్ వెల్లడి



మార్కాపురం అక్టోబర్ 21 శ్రీ చక్రమార్కాపురం.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏమీ చేయలేకమెడికల్ కాలేజీలను పీపీపీ విధానం తో ప్రైవేటీకరణ చేయాలనే దురాలోచనకు వ్యతిరేకంగా వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో సాగుతున్న కోటి సంతకాల సేకరణ లక్ష్యంగాకార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొని నిరంకుశ కూటమి సర్కార్ దిగొచ్చేలా! చేయాలని రాష్ట్ర ప్రజలకు వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మంగళవారం నాడు ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ ఈ ప్రజా ఉద్యమం లో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని సంతకాలు చేస్తేనే ప్రజాభిప్రాయం ఏమిటో! కూటమిప్రభుత్వానికిఅర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు. పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించేందుకు వైసీసీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సర్కార్ పెద్ద ఎత్తున్న వైద్య కళాశాలల నిర్మాణం ప్రభుత్వం ఆధ్వర్యంలోచేపట్టిందనన్నారు.నేడు కూటమి ప్రభుత్వం నిరంకుశ విధానాలతో వాటిని ప్రైవేటు పరం చేసి వైద్యం అనేది ప్రజలకు అందకుండా చేసి వైద్యమో రామచంద్ర అనేమాదిరిగా కూటమి ప్రభుత్వంపాల్పడుతోందని ఆయనవిమర్శించారు.మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అనునిత్యం ప్రజాసేవలో ఉండే అన్నా రాంబాబు మోకాలినొప్పితోబాధపడుతున్నప్పటికీ ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో అలుపెరుగని నాయకుడిలా ప్రజా సేవ కొరకు ప్రజల కొరకు చురుకుగా పాల్గొన్నారు. అన్నా రాంబాబు గారికి తోడుగా మాజీ ఎమ్మెల్యే ఉ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకటరెడ్డి తమ వయసుని సైతం లెక్కచేయకుండా యువకుడిలా పాల్గొంటూ తమ వంతు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమానికి అందించారని వీరిని చూసి మాలాంటి వారికి నూతన ఉత్సాహాన్ని కలగజేసారన్నారు. తమ నేతలు అందించే స్ఫూర్తితో నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న పాల్గొని ప్రభుత్వం దిగొచ్చేలా చేద్దామని ఆయనపిలుపునిచ్చారు.ఇటువంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలతో కూటమి సర్కార్ మానుకోవాలని ఆయన కోరారు. లేకపోతే కూటమి సర్కార్ కు ప్రజలుతగినగుణపాఠంచెబుతారని ఆయన తెలిపారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమం వచ్చే ఎన్నికల్లో కూటమి సర్కార్ ఓటమి కి రెఫరండం లా నిర్వహించాలని ప్రజలకు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విన్నవించారు.

## మార్కాపురంలో అజల్స్ స్వచ్ఛంద సంస్థ వృద్ధాశ్రమం ప్రారంభం




మార్కాపురం అక్టోబర్ 21 శ్రీ చక్రమార్కాపురం ఆదుకుందాము ఎస్సీ ఎస్టీ లేబర్ సొసైటీ (అజల్స్) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మార్కాపురం పట్టణంలోని (నానాజాతుల కాలనీ) పదవ వార్డు పెద్ద నాగులవరం రోడ్డు నందు, కొండేటి లలితమ్మ రిబ్బన్ కట్ చేసి వృద్ధాశ్రమంను ప్రారంభించడం జరిగింది.ఈ వృద్ధాశ్రమములో మార్కాపురం పరిసర ప్రాంతంలోని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలనివారుతెలియజేశారు.ఇది పూర్తిగా దాతల సహాయ సహకారాలతోనే నడుస్తుంది. కనుక మార్కాపురం పరిసర ప్రాంత వృద్ధులు మా యొక్క ఆశ్రమము లో పేరు వివరాలను నమోదు చేసుకుని మీ యొక్కచివరిమజిలీసుఖవంతంగాకొనసాగించవలసిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ కొటారు ప్రభుదాసు,జిజిఎం డైరెక్టర్ కొండేటి వినోద్ కుమార్,ఆల్ ఇండియా క్రిస్టియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొటారి సామ్సన్,సీనియర్ సేవకులు కొప్పుల మల్లయ్య, దైవ సేవకులు దర్శనం ప్రభుదాస్, స్వచ్ఛంద సేవా సంస్థపెద్దలు,వృద్ధమహిళలు,పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా గెల్లి చౌడేశ్వరావు.గెల్లి చౌడేశ్వరావు కు శుభాకాంక్షలు తెలిపిన సహచర అడ్వకేట్ మరియు మిత్ర బృందం



మార్కాపురం అక్టోబర్ 21 శ్రీ చక్రమార్కాపురం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది గెల్లి చౌడేశ్వరరావునియమితులయ్యారు..ఈ మేరకు శనివారం న ఆయనకు కేంద్ర కార్యాలయం నుండి అధికారిక ఉత్తర్వులు వెలుబడ్డాయి..ఈ సందర్భంగా గెల్లి చౌడేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో వైసిపి ప్రకాశం జిల్లా లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక చేసిన గిద్దలూరుమాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా వెంకట రాంబాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు..వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇంచార్జి అన్నా వెంకట రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు..వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి మరల ముఖ్యమంత్రిగా,అన్నా రాంబాబు ను ఎమ్మెల్యే గా చేసుకోవడమే తన అంతిమ లక్ష్యమని తెలిపారు...

## ఆదియోగి ఫౌండేషన్ ద్వారా పేదలకు బట్టలు దుప్పట్లు పంపిణీ

### ఆడియో ఈ ఫౌండేషన్ అధ్యక్షులు బొంతల వెంకటకృష్ణ వారి సహకారంతో



మార్కాపురం అక్టోబర్ 21 శ్రీ చక్రమార్కాపురం దోర్నాల మండలం నంది గూడెం గ్రామంలో ఆదియోగి ఫౌండేషన్ అధ్యక్షులు మరియు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ వారి మనవరాలు మణికర్ణిక దాత్రి పుట్టినరోజు సందర్భంగా వారి కుమారులు బొంతల దినేష్ బొంతల దీపక్ కుమార్ చేతుల మీదుగాచెంచుగూడెం నందు సుమారు 500 మందికి బట్టలు మరియు వృద్ధులకు.దుప్పట్లు.వితంతువులకు చీరలు విద్యార్థులకు పలకలు బలపాలు మరియు ప్యాడ్లు మిఠాయిలు.అందజేశారు అనంతరం దిలీప్ కుమార్ మాట్లాడుతూ మా నాన్నగారు బొంతల కృష్ణ ప్రతి సంవత్సరం స్కూల్ విద్యార్థులకు ప్యాడ్లు పలకలు పంపిణీ చేసామని అలాగే నిరుపేదలకు బట్టలు చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు మా ఫౌండేషన్ తరపున పంపిణీ చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఎలా చేయడం మాకు ఎంతో ఆనందంగా పేదలలో ఆనందం మాకు ఆశీర్వాదం గా ఉందని వారి ఆశీస్సులు తీసుకొని మరింత ముందుకు వెళ్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు



## వెన్నా హనుమారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన గుంటకదు-శ్శాలువతో సత్కరించిన గుంటక



మార్కాపురం అక్టోబర్ 21 శ్రీ చక్రమార్కాపురంప్రకాశం జిల్లా విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా గుంటక అంజిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డినిమర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సత్కరించారు. ఈ పదవి రావడానికి సహకరించేందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు వాతంతట అవే వస్తాయని అన్నారు. మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని అంజిరెడ్డికి సూచించారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో పేద విద్యార్థులు అన్యాయానికి గురయ్యారు అన్నారు. అంజిరెడ్డి మాట్లాడుతూఈ పదవి నాకు మరింత బాధ్యతలు పెంచాయని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. వైయస్సార్ సిపి కార్యక్రమములు ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు విఫలమయ్యాయని తెలిపారు. బాబు పాలనలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ జిల్లా యూత్ వింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్రెడ్డి,వైసీపీ స్టేట్కార్యదర్శగాయం శ్రీనివాసుల రెడ్డి, వైసిపి నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులురమణారెడ్డి,బాలయ్య , షేక్. నూర్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు

## బాలురుల ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14





మార్కాపురం అక్టోబర్ 21 శ్రీ చక్రమార్కాపురం డివిజనల్ లెవెల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ అండర్ 14 అండ్ 17 బాల బాలికల ఎంపిక పూర్తి.×స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం వేదికగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 మరియు 17 బాల బాలికల జిల్లా జట్టుకు సెలక్షన్స్ నిర్వహించడం జరిగినది .ఈ సెలక్షన్స్ లో మార్కాపురం డివిజన్ పరిధిలోని మండల స్థాయిలో ఎంపిక కాబడిన 300మందివిద్యార్థులుపాల్గొన్నారు..మార్కాపురం డివిజనల్ ఉప విద్యాశాఖాధికారి మామిళ్ళపల్లి శ్రీనివాసరెడ్డి గఆధ్వర్యంలో ఎంఈఓ లు రాందాస్ నాయక్, శార్వాణి ,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ కోఆర్డినేటర్స్ పి. దామోదర్ రెడ్డి చెంచయ్య నాయుడు డివిజన్లోని వ్యాయామ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొని సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. అండర్ 14 బాల బాలికల జట్టు.. అండర్ 17 బాల బాలికల జట్లు ఎంపిక చేయడం జరిగింది.

## ఎమ్మెల్యేను బెదిరించి కోటి రూపాయలు

గుంటూరు, అక్టోబరు 21, దేశవ్యాప్తంగా రోజురోజుకూ డిజిటల్ అరెస్టు మోసాలు పెరిగిపోతున్నాయి. సామాన్యులనే కాదు.. ప్రజాప్రతినిధులను కూడా కేటుగాళ్లు బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా.. ఏపీలోని ఓ ఎమ్మెల్యేను బెదిరించి అతని నుంచి కేటుగాళ్లు కోటి రూపాయలు కొట్టేశారు. అసలు విషయం తెలుసుకున్న సదరు ఎమ్మెల్యే.. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగంలోకిదిగి విచారణ చేస్తున్నారు.ఏపీకి చెందిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని నివాసంలో ఉండగా.. ఈ నెల 10వ తేదీన ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాను ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారి గౌరవ్ శుక్లాగా పరిచయం చేసుకున్నాడు. ఎమ్మెల్యే బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన వివరాలపై ప్రశ్నించాడు. ఆ తరువాత కొద్దిసేపటికి మరో నెంబర్ నుంచి వీడియో కాల్ వచ్చింది. యూనిఫాంలో ఉన్న ఆ వ్యక్తి ముంబై సైబర్ క్రైమ్ బ్రాంచ్ అధికారి విక్రమ్‌గా పరిచయం చేసుకున్నాడు.ఉగ్రవాదుల బ్యాంకు లావాదేవీల కేసులో మీకు ప్రమేయం ఉంది.. మనీ లాండరింగ్ జరిగిందని పేర్కొంటూ.. ఒక ఉగ్రవాది ఖాతా నుంచి రూ. 3కోట్లు మీ బ్యాంక్ ఖాతాకు బదిలీ అయ్యాయంటూ నకిలీ పత్రాలు, అరెస్టు వారెంట్లు చూపించి బెదిరించాడు. అంతేకాదు.. మీ బ్యాంక్ అకౌంట్లు పరిశీలించాలి.. అందుకు సహకరించాలి.. ఏ క్షణమైనా అరెస్టు చేస్తామంటూ భయపెట్టాడు. ఈ క్రమంలో పలు దఫాలుగా ఎమ్మెల్యే నుంచి రూ.1.07కోట్లు తమ ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు

# మహబుబ్ వలిని సన్మానించిన పలువురు.

సామాజిక సేవా కార్యకర్తలు భవిష్యత్తులో మరిన్ని సేవా పురస్కారాలు అందుకోవాలి

సమాజ సేవాపరులను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గుర్తించాలి






మార్కాపురం,అక్టోబర్ 21 శ్రీ చక్రమార్కాపురం తర్లు పాడు మండలం తుమ్మలచెరువు గ్రామం నివాసి అయినా షేక్ స్మైల్ కాసింబి దంపతులకు మూడవ సంతానం మహబూబ్ వలి సామాజిక సేవలో 106 అవార్డులు పొందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి,సామాజిక సేవకుడు మహబూబ్ వలి ని మంగళవారం న ఆయన నివాసంలో వివిధ రంగాలలోనిమిత్రులు మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ వలి భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ సేవా అవార్డులు మరియు ఉత్తమ సేవ రాష్ట్రపతి అవార్డును.పొందాలని ఇలాంటి వారికి భారత ప్రభుత్వం గుర్తించి సామాజిక స్పృహ ఉన్నవారిని గుర్తించి సేవా పథకాలు ఇవ్వాలని. అప్పుడే సమాజంలో గుర్తింపు.వస్తుందని.ఆకాంక్షించారు..పేదవారికి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి అండగా నిలవాలని కోరారు..అనంతరం మహబూబ్ వలి మాట్లాడుతూ పేదవారికి తన శక్తి మేరకు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు..ఆర్మీ ఉద్యోగం చేస్తూనే వచ్చే జీతం లో కొంతమేర పేద పిల్లలకు చదువు నిమిత్తం ఆర్థిక సహాయం చేస్తున్నానని తెలిపారు..పేదలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని అన్నారు..తాను చేసిన సేవలను గుర్తించిన పలు సంస్థలు 2007 సంవత్సరం నుండి ఇప్పటివరకు పలు రకాల అవార్డులు ప్రధానం చేశారని తెలిపారు..ఈ కార్యక్రమం లో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ఆ తెలంగాణ రాష్ట్రాలఅధ్యక్షులు .దేవలూటి.శంకర్,ప్రముఖన్యాయవాది.రత్నం,సుబ్బారావు గోనుగుంట్ల శ్రీధర్ గుర్రం శ్రీధర్ పలువురు ప్రజా సంఘం నాయకులు పాల్గొని అభినందనలు తెలిపారు

# యానాం బీచ్ లో సంక్రాంతి సంబురాలు

కాకినాడ, అక్టోబరు 21, సువిశాల సాగరతీరం.. తెలుపు వర్ణంలో ఆకట్టుకునే తీరంలోని ఇసుక తిన్నెలు.. కాసేపు తీరంలో గడిపితే మనసుకు, తనవుకు తాకుతూ అవధులు లేని ఉత్సాహాన్ని ఇచ్చే పిల్లతిమ్మెరలు.. అల్లంత దూరంలోనే పచ్చని తివాచీ నిలబెట్టిన చందంగా కనిపించే సరుగుడు తోటలు.. బీచ్ కు వెళ్లే ముందే రా రమ్మని ఆహ్వానం పలికే ఉప్పుటేరుల్లో బోట్ షికార్లు.. ఇక నోరూరించే ఘుమఘుమల పసందైన గోదావరి వంటకాలు.. ఇక సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింభించేలా ప్రత్యేక కార్యక్రమాలు.. జాతీయ స్థాయిలో క్రీడా పోటీలు.. రాత్రి అయితే చాలు వినోద కార్యక్రమాలు.. ఇలా ఒక్కటేమిటి.. అన్ని హంగులతోనూ ఈ సారి సంక్రాంతి పండుగను అదిరిపోయే స్థాయిలో ప్లాన్‌చేస్తున్నా రు. ఎక్కడ అనుకుంటున్నారా.. అదేనండీ ఆంధ్రా గోవా.. అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని ఉప్పలగుప్తం మండలం సూరసాన యానాం బీచ్‌లో కళ్లు మిరుమిట్లు గొలిపేలా సంక్రాంతి పండుగ సంబరం బీచ్ ఫెస్టివల్‌గా ప్లాన్ చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు ఇంకా మూడు నెలల సమయం ఉంది. అయినా ముందస్తుగానే అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సారథ్యంలో పక్కాగా మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధులు విడుదల చేయడంతోపాటు చమురు, సహజ వాయు సంస్థల సీఎస్సార్ నిధుల ద్వారా పక్కా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా యానాం బీచ్ లో అధికారులు పర్యటించి ప్రణాళిక సిద్ధం చేశారు. సంక్రాంతి పండుగ మూడు రోజులు ఇక్కడికి స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో తరలివచ్చే అవకాశాలు ఉండడం వల్ల రోడ్ల అభివృద్ధి, పర్యాటకులు ఉండేందుకు రిసార్ట్స్‌లు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, భద్రత, రవాణా సదుపాయం ఇలా అనేక అంశాలపై పరిశీలించి ముందస్తు ఏర్పాట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. యానాం బీచ్ వరకు నేరుగా భారీ వాహనాలు సైతం వెళ్లేలా పక్కా సీసీ రోడ్లు నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యాయి. బీచ్ ఫెస్టివల్‌కు వచ్చే క్రౌడ్ ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో గతేడాది అనుభవాలను దృష్టిలో పెట్టకుని ఇన్ రోడ్.. ఔట్ రోడ్డు లెక్కన రెండు విశాలమైన సీసీ రోడ్లు నిర్మాణాలు చేపట్టారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అవాంతరాలు కలుగకుండా ఈ ఏర్పాట్లు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటలకులకు హాస్ప?టాలిటీ సదుపాయం, ఇతర సదుపాయాలతోపాటు మూడు నెలల వ్యవధిలో నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు..గతేడాది జాతీయ స్థాయి మహిళా బీచ్ వాలీబాల్ పోటీలు భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ ఏడాది కూడా అంతకంటే భారీ స్థాయిలో సంక్రాంతి పండుగకు ముందే నిర్వహించాలని ఆలోచనలో ఉన్నామంటున్నారు. దీనికి తోడు పగటి పూట బోట్ షికార్, బీచ్ సాండ్ వెహికల్స్, స్కై డ్రైవింగ్, బెలూన్ డైవింగ్ ఇలా పలు అడ్వెంచర్ ఈవెంట్స్ నిర్వహించేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. తెలుగువారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి 3 రోజులు కూడా యానాం బీచ్‌లోనే భారీ ఎత్తులో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ తెలిపింది. దీనికోసం ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు దిశగా కృషిచేస్తున్నామన్నారు. భారీ భోగి మంటల నుంచి రంగవల్లుల అలంకరణ తదితర సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింభించేలా పండుగ నిర్వహిస్తామని, ఈ ఏడాది బీచ్ ఫెస్టివల్ తరలి వచ్చేందుకు వసతి, సదుపాయాల కల్పనకు ముందస్తుగానే ఆంధ్రాగోవా బీచ్ ఫెస్టివల్ అనే వెబ్ సైట్ ద్వారా స్లాట్లు తెరుస్తామని నిర్వాహకులు చెబుతున్నారు.. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం నుంచి ఎస్.యానాం బీచ్‌కు చేరుకోవాలంటే 34 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. అమలాపురం నుంచి బీచ్ వరకు పక్కా రోడ్లు సదుపాయాలున్నాయి. బస్సు సదుపాయం కూడా ఉంది. ఇక రాజమండ్రి నుంచి వచ్చేవారు రాజమండ్రి రైల్వే స్టేషన్ నుంచి అమలాపురం వచ్చి అమలాపురం నుంచి ఎస్.యానాం చేరుకోవచ్చు. కాకినాడ నుంచి అమలాపురం వచ్చి అక్కడి నుంచి ఎస్.యానాం బీచ్‌కు సునాయాసంగా చేరుకోవచ్చు.

# పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం

విజయవాడ, అక్టోబరు 21, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం ఉందంటున్నారు. పవన్ కల్యాణ్ పదే పదే పదిహేనేళ్ల పాటు కూటమి కలసి ఉంటుందని చెబుతూ వస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి పవన్ కల్యాణ్ పెట్టే షరతులు కూడా మారతాయంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటే పవన్ కల్యాణ్ గౌరవంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను ఇబ్బందిపెట్టే విధంగా మాట్లాడినా మిత్రధర్మం కోసం పవన్ కల్యాణ్ సహిస్తూ కూటమి విచ్ఛిన్నం కాకపోవడానికి తానే కారణమని గట్టిగా చెప్పదలచుకున్నారు. ఇప్పటి వరకూ మిత్రపక్షాల్లో ఉన్న టీడీపీ నేతలు మాత్రమే జనసేన పై కొంత నోరు జారారుఅదేసమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం చాలా వరకూ సంయమనం పాటిస్తూ వస్తున్నారు. అందుకు దూరాలోచన కారణమన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. మొన్నటి ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించిన ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టగలిగారు. కీలకమైన పంచాయతీరాజ్, అటవీ, పర్యావరణ శాఖ వంటివాటిని ఏరికోరి తీసుకున్నారు. అంతేకాదు కొన్ని విషయాల్లో ప్రభుత్వ నిర్ణయాలను కూడా మంత్రి మండలి సమావేశాల్లో ప్రశ్నిస్తున్నారు. గతంలో అమరావతి రాజధాని రైతుల నుంచి అదనపు భూముల విషయంలో అభ్యంతరాలు తెలపడంతో పాటు ఇటీవల లూలూ సంస్థ పెట్టిన షరతులను కూడా ప్రశ్నించి తాను అవసరమైనప్పుడు ప్రశ్నిస్తానని సిగ్నల్స్ అధికార టీడీపీకి ఇవ్వగలిగారు.మరోవైపు 2024 ఎన్నికల వరకూ ఆయన ఎమ్మెల్యేగా కూడా ఎన్నిక కాలేదు. దీంతో అనుభవం లేకపోవడంతో సీట్ల పంపకంలో గాని, చివరకు మంత్రి పదవుల విషయంలోగాని ఒకింత రాజీ పడ్డారు. తాను తక్కువ సంఖ్యలో సీట్లు తీసుకున్నానని ఆయనకు తెలుసు. జనసైనికులకే కాదు తన అభిమానులకు కూడా అది నచ్చదని తెలిసినా చంద్రబాబు అనుభవానికి పెద్దపీట వేయాలని సహకరించారు. ఇకపై అలా ఉండదంటున్నారు. ఎందుకంటే ఉప ముఖ్యమంత్రిగా ఎటూ వచ్చే ఎన్నికల నాటికి ఐదేళ్ల అనుభవం ఉంటుంది. అందుకే వచ్చే ఎన్నికల్లో షరతులు ఉంటాయన్నది జనసైనికుల నుంచి వినిపిస్తున్నమాట. అలాగే సీట్ల విషయంలోనూ రాజీ ఉండదన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచి వ్యక్తమవుతుంది. తనకు కూటమి కలసి ఉండటం ఎంత అవసరమో టీడీపీకి అంతకంటే ఎక్కువ అవసరం కావడంతో ఈరోజు షరతులు వర్తిస్తాయని జనసైనికులు బాహాటంగానే చెబుతున్నారు.

# యాక్టివ్ అయిన కేడర్

విజయవాడ, అక్టోబరు 21, వైసీపీ అధినేత జగన్ పార్టీకి కేవలం పదహారు నెలల్లోనూ ఆంధ్రప్రదేశ్ లో కొంత ఊపు కనిపిస్తుందని ఆ పార్టీ నేతలు అంచనా వేసుకుంటున్నారు. అందుకే ఇన్నాళ్లూ బయటకు రాని వారు కూడా ఇప్పుడు వైసీపీకి వచ్చే క్రేజ్ ను చూసి తిరిగి యాక్టివ్ అవుతున్నారు. ఇప్పటి వరకూ వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారం వస్తుందో రాదో అన్న అనుమానంతో ఇంటి గడప దాటని నేతలు కూడా నేడు బయటకు వచ్చి అధికార పార్టీ పై విమర్శలు చేస్తున్నారు. జనం నాడి కొంత తెలియడంతో వారి మనసులు కూడా మారాయంటున్నారు. వైసీపీ అధికారం కోల్పోయిన పదిహేను నెలల నుంచి కనిపించని నేతలు నేడు బయటకు రావడంతో పాటు వైసీపీ ఇచ్చిన కార్యక్రమాలకు కూడా హాజరవుతున్నారు.అదే సమయంలో మీడియా సమావేశాలు కూడా పెట్టి అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకూ గుడివాడ అమర్ నాథ్, పేర్ని నాని, జోగి రమేష్, ఆర్కే రోజా, విడదల రజనీ, బొత్స సత్యనారాయణ వంటి నేతలు మాత్రమే మీడియాలో అధికార పార్టీపై విమర్శలు చేయడానికి ముందుండే వారు. కానీ దూరంగా ఉండే ధర్మాన ప్రసాదరావు వంటి నేతలు కూడా బయటకు వస్తున్నారంటే పార్టీకి కొంత హైప్ కనపడుతుందన్న భావన నేతల్లో వ్యక్తమవుతుంది. కేవలం పదహారు నెలల్లోనే వైసీపీ నేతలు ఇంత యాక్టివ్ అయితే రానున్న కాలంలో మరింతగా బయటకు వచ్చి ప్రజల్లోకి వెళతారన్న అంచనాలో కేంద్ర పార్టీ కార్యాలయం కూడా ఉందన్నది వాస్తవం.ముఖ్యంగా జగన్ పర్యటనలకు జనం నుంచి మంచి స్పందన రావడంతో పాటు క్యాడర్ కూడా భయం లేకుండా వచ్చి పాల్గొనడంతో ఈ మార్పునకు కారణమని అంటున్నారు. అనేక అంశాలు వైసీపీకి ప్లస్ గా మారాయన్న లెక్కలు వేసుకుంటున్నారు. ప్రధానంగా గుంటూరు మిర్చి రైతులు, పొదిలి పొగాకు రైతులు, బంగారుపాళ్యంలో చిత్తూరు మామిడి రైతుల కోసం వెళ్లిన పర్యటనతో పాటు పల్నాడు పర్యటన, తాజాగా ఉత్తరాంధ్ర పర్యటన కూడా సక్సెస్ కావడంతో ఒక్కొక్కరుగా నేతలు బయటకు వస్తున్నారు. దీంతో పాటు మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ అంశంతో పాటు కల్తీ మద్యం ఘటన కూడా తమకు అనుకూలంగా మారుతుందని అంచనా వేసుకుని మరీ నేతలు బయటకు వస్తున్నారని వైసీపీ కీలక నేత ఒకరు చెప్పారు. మొత్తం మీద రానున్న రోజుల్లో వైసీపీ నేతలు ఇక జనం బాట పట్టే అవకాశాలు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# స్టేట్స్ లో ట్వీట్స్ వార్...

విశాఖపట్టణం, అక్టోబరు 21, స్టేట్స్ అండ్ ట్వీట్స్ వార్ నడుస్తూనే ఉంది. ఏపీ, కర్ణాటక మినిస్టర్స్ మధ్య ఇన్వెస్ట్‌మెంట్స్‌పే డైలాగ్ వార్ కొనసాగుతోంది. బెంగళూరులో రోడ్లు బాలేవు..సౌకర్యాలు కల్పించడం లేదని కంపెనీల సీఈవోలు పెట్టిన పోస్టులతో వివాదం మొదలై..లోకేశ్ రెస్పాండ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇప్పుడు మరోసారి గూగుల్ డేటా సెంటర్‌పై కర్ణాటక ఐటీ మినిస్టర్ చేసిన ట్వీట్‌కు లోకేశ్ అదే స్థాయిలో రియాక్ట్ కావడం ఆసక్తికరంగా మారింది. కర్ణాటక మంత్రులు?ఏపీ ఐటీ మినిస్టర్ లోకేశ్ మధ్య ట్వీట్ వార్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. బెంగళూరులో పరిశ్రమలను రన్ చేయలేకపోతున్నామని..అక్కడి నుంచి వెళ్లిపోతామంటూ పలువురు ఇండస్ట్రియలిస్టులు స్టేట్‌మెంట్లు ఇవ్వడం ఆ మధ్య చర్చకు దారితీసింది. ఇదే అదునుగా..ఏపీకి వచ్చేయండి..మీకు రెడ్ కార్పెట్ వెల్‌కమ్ అంటూ లోకేశ్ చేసిన ట్వీట్స్ ఆసక్తికరంగా మారాయి. బెంగళూరులో రోడ్లు, ఇతర సౌకర్యాలు, వసతులపై ఏరో స్పేస్ పార్క్, బ్లాక్ బక్ అనే పరిశ్రమ అసంతృప్తిపై గతంలోనే లోకేశ్ రియాక్ట్ అయ్యారు.ఏరో స్పేస్ పార్క్‌ను అనంతపురంకు..బ్లాక్ బక్ పరిశ్రమలను విశాఖపట్నానికి తరలించాలని కోరారు. దీంతో కర్ణాటక రాజకీయాల్లో కాక రేగింది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే పరిశ్రమలు ఏపీకి తరలిపోతున్నాయని అక్కడి విపక్షాలు సిద్దరామయ్య సర్కార్‌పై అటాక్ స్టార్ట్ చేయడంతో..15 రోజుల క్రితం పెద్ద రచ్చే అయింది. అప్పటినుంచే ఏపీ, కర్ణాటక మంత్రుల మధ్య ట్వీట్ వార్ మొదలై..ఈ మధ్య కాస్త చల్లబడిందిఇప్పుడు గూగుల్ డేటా సెంటర్‌పై కర్ణాటక ఐటీ మినిస్టర్ ప్రియాంక్ ఖర్గే చేసిన కామెంట్స్ చర్చకు దారి తీస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం అడ్డగోలుగా రాయితీలు ఇచ్చి గూగుల్ డేటా సెంటర్‌ను ఏపీకి తెచ్చుకుందన్నారాయన. అన్ని రాయితీలు ఇస్తే ఏ రాష్ట్రం అయినా పెట్టుబడులు తెచ్చుకోవచ్చన్నారు. అంతేకాదు ఏపీ అప్పులు ఇప్పుడు దాదాపు రూ.10 లక్షల కోట్లకు పెరిగాయని, కేవలం ఒక సంవత్సరంలోనే రూ.లక్షా 61 వేల కోట్లకుపైగా అప్పులు తీసుకున్నారని కూడా ప్రియాంక్ ఖర్గే ట్వీట్ చేశారు.ఆంధ్రా ఫుడ్ స్పైసీగా ఉంటుందని..ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో కాస్తంత ఘాటు ఉన్నా.. దాన్ని ఆస్వాదిస్తారు. కానీ పోషకాహార నిపుణులు ఆహారంలో సమతుల్యత ఉండాలని సిఫార్సు చేస్తున్నారు. అలాగే ఆర్థికవేత్తలు కూడా బ్యాలెన్స్‌డ్ బడ్జెట్‌ను మెయింటేన్ చేయాలని చెబుతున్నారంటూ ప్రియాంక్ ఖర్గే తన ట్వీట్‌లో చెప్పుకొచ్చారు. ఏపీ ఐటీ మంత్రి లోకేశ్..ప్రియాంక్ ఖర్గేకు కౌంటర్ ఇచ్చారు. ఏపీకి గూగుల్ డేటా సెంటర్ రావడంపై పొరుగు రాష్ట్రాల్లో అలజడి మొదలైందన్నారు. ఆంధ్రా ఆహారం కారంగా ఉంటుందని అంటున్నారని, తమ పెట్టుబడులు కూడా అలాగే అనిపిస్తున్నాయని చురకలు అంటించారు

# స్పోర్ట్స్ న్యూస్

# భారత అభిమానులకు బ్యాడ్‌న్యూస్.. ఫుట్‌బాల్ మాంత్రికుడు రావడం లేదు..!



ఫుట్‌బాల్ మాంత్రికుడు క్రిస్టియానో రొనాల్డో రాకకోసం ఆశగా ఎదురుచూస్తున్న భారత అభిమానులకు బ్యాడ్‌న్యూస్. ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్‌మ్యాచ్ కోసం అతడు ఇండియాకు రావడం లేదు. అల్ నస్రీ క్లబ్ యాజమాన్యం రొనాల్డోకు ఎంతగానో చెప్పిచూసినా సరే అతడు మాత్రం నో చెప్పేశాడు. వర్క్‌లోడ్ కారణంగానే ఈ స్టార్ ప్లేయర్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. దాంతో.. లియోనల్ మెస్సీ(ఒతినీనివశ్రీ ఓవబబతి)తో పాటు రొనాల్డో ఆటను చూసి మురిసిపోవాలనుకున్న అభిమానులకు పెద్ద షాక్ తగిలింది.ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ 2లో రొనాల్డో సారథ్యం వహిస్తున్న అల్ నస్రీ క్లబ్ గ్రూప్ డీలో ఉంది. అయితే.. గత రెండు మ్యాచుల్లో ఈ ఫార్వర్డ్ ప్లేయర్ లేకుండానే బరిలోకి దిగిన అల్ నస్రీ జట్టు రెండింటా గెలుపొందింది. దాంతో.. కెప్టెన్ లేకుండానే 28 మందితో కూడిన అల్ నస్రీ బృందం సోమవార రాత్రి గోవా చేరుకోనుంది. అనంతరం.. బుధవారం స్థానిక నెహ్రూ స్టేడియంలో గోవా ఎఫ్‌సీ, ఆల్ నస్రీ క్లబ్ తలపడుతాయి.మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లోని ఏఎఫ్‌సీ హౌస్‌లో ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ 2025-26 సీజన్ డ్రా తీశారు. అదే గ్రూప్‌లో ఇండియన్ సూపర్ లీగ్(మోబ)కు చెందిన ఎఫ్‌సీ గోవా జట్టు కూడా ఉండడంతో ఈ వెటన్ ప్లేయర్ రాక అనివార్యమని అందరూ ఊహించారు. కానీ, బిజీ షెడ్యూల్ కారణంగా విశ్రాంతి తీసుకోవాలని రొనాల్డో భావించాడు. ఇదే విషయాన్ని అతడు మేనేజ్‌మెంట్‌కు తెలియచేశాడు. దాంతో.. గోవాలో రొనాల్డో ఆట చూసి తరించాలనుకున్న అభిమానులకు నిరాశే మిగిలనుంది.గ్రూప్ డీలో ఎఫ్‌సీ గోవా, అల్ జవ్రా ఎఫ్‌సీ (ఇరాక్), ఎఫ్‌సీ ఇస్తిక్లోల్(తజకిస్థాన్) జట్లు ఉన్నాయి. రొనాల్డో కెప్టెన్సీలో అద్భుత విజయాలు సాధిస్తున్న అల్ నస్రీ క్లబ్ సౌదీ ప్రో లీగ్‌లో మూడో స్థానంతో ఈ లీగ్‌కు అర్హత సాధించింది. ఐఎస్ఎల్ 2024/25 లీగ్ సీజన్‌లో గోవా టీమ్ రెండో స్థానంలో నిలిచింది. మే నెలలో సూపర్ కప్‌లో విజేతగా నిలిచి ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది గోవా. అదే జోష్‌తో ఒమన్‌కు చెందిన అల్ సీబ్ జట్టును ఓడించి ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్‌లో ఆడే అవకాశం దక్కించుకుంది.

# అడిలైడ్ అంటే కోహ్లీకి పూనకాలే.. ఆసీస్‌కు చుక్కలే!

పునరాగమనంలో డకౌట్‌తో తీవ్రంగా నిరాశపర్చిన విరాట్ కోహ్లీ.. మరో కీలక పోరుకు సిద్ధమయ్యాడు. అచ్చొచ్చిన మైదానంలో ప్రత్యర్థికి చుక్కలు చూపించేందుకు రెడీ అవుతున్నాడు. నాలుగున్నర నెలల సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన కోహ్లీ.. పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్ దకౌటయ్యాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా డక్ వర్త్ లూయిస్ పద్ధతిన 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. అడిలైడ్ వేదికగా గురువారం రెండో వన్డే జరగనుంది.ఈ సిరీస్‌లో నిలవాలంటే టీమిండియా ఈ మ్యాచ్ గెలవాలి. లేదంటే మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కోల్పోతుంది. అడిలైడ్ వన్డే గెలవాలంటే కోహ్లీతో పాటు రోహిత్ శర్మ రాణించాలి. అయితే అడిలైడ్‌లో కోహ్లీ రికార్డ్స్ బాగున్నాయి. అడిలైడ్ వేదికగా మూడు ఫార్మాట్లలో కలిపి 15 ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ.. 65 సగటుతో 975 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలతో పాటు 4 శతకాలు ఉన్నాయి.ఇక్కడ ఇప్పటి వరకు 4 వన్డేలు ఆడిన కోహ్లీ 61 సగటుతో 244 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉ



న్నాయి. దాంతో కోహ్లీ నుంచి మరో సెంచరీ వస్తుందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అడిలైడ్ వేదికగా అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కూడా కోహ్లీ కొనసాగుతున్నాడు.975 పరుగులతో అతను టాప్ స్కోరర్‌గా నిలవగా.. సర్ డాన్ బ్రాడ్‌మన్ (970), స్టీవ్ స్మిత్(934), గ్రేగ్ చాపెల్(747), షేన్ వాట్సన్(729), ఆడమ్ గిల్‌క్రిస్ట్ (687) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ జాబితాలో బ్రాడ్‌మన్ మినహా మిగతా బ్యాటర్లంతా కోహ్లీ కంటే ఎక్కువ ఇన్నింగ్స్ ఆడారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25లో భాగంగా అడిలైడ్ వేదికగా చివరిసారిగా ఆడిన కోహ్లీ.. ఈ డే/నైట్ టెస్ట్‌లో తీవ్రంగా నిరాశపర్చాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో 7, 11 పరుగులు మాత్రమే చేశాడు.వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్న కోహ్లీ, రోహిత్‌లకు ఈ మ్యాచ్ అగ్ని పరీక్షగా మారింది. ఈ మ్యాచ్‌లో రాణిస్తేనే వారిపై ఒత్తిడి తగ్గనుంది. లేదంటే విమర్శలు రెట్టింపు అవుతాయి.

# మ్యాచ్ విన్నర్‌ను పక్కనపెడితే ఇలానే ఉంటుంది.. గంభీర్‌ను ఏసుకున్న క్రిష్ శ్రీకాంత్!



టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై మాజీ సెలెక్టర్ క?ష్ణమాచారి శ్రీకాంత్ మరోసారి నిప్పులు చెరిగాడు. మ్యాచ్ విన్నర్‌ను పక్కనపెడితే ఫలితం ఇలానే ఉంటుందని విమర్శించాడు. ఆస్ట్రేలియా పర్యటనను టీమిండియా ఓటమితో ప్రారంభించిన సంగతి తెలిసిందే. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో టీమిండియా డక్ వర్త్ లూయిస్ పద్ధతిన 7 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ వైఫల్యంతో పాటు వర్షం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా రిస్ట్ కుల్దీప్ యాదవ్ లేకుండా బరిలోకి దిగింది. దాంతో కనీస పోటీ ఇవ్వలేకపోయింది.తాజాగా ఈ మ్యాచ్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన క్రిష్ శ్రీకాంత్.. హెడ్ కోచ్ గంభీర్‌ను గట్టిగా అర్సుకున్నాడు. ఈ పర్యటనకు ముందు హర్షిత్ రాణాను ఎంపిక చేయడాన్ని క్రిష్ శ్రీకాంత్ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. గంభీర్ ప్రియ శిష్యుడు కావడంతోనే హర్షిత్ రాణాకు మూడు ఫార్మాట్లలో అవకాశం దక్కుతుందని విమర్శించాడు.ఈ విమర్శలపై గంభీర్ ఘాటుగా స్పందించాడు. యూట్యూబ్ వ్యూస్ కోసం ఓ యువ ఆటగాడిపై విమర్శలు గుప్పించడం సరికాదని మందలించాడు. గంభీర్ కౌంటర్‌పై మౌనం వహించిన క్రిష్ శ్రీకాంత్.. తొలి వన్డే పరాజయం నేపథ్యంలో తన విమర్శలను ఎక్కుపెట్టాడు. కుల్దీప్ యాదవ్ ఆడించకుండా టీమిండియా తప్పు చేసిందని మండిపడ్డాడు. టీమిండియా ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలని సూచించాడు. ఆసీస్ స్పిన్నర్ మాథ్యూ కుహ్నెమన్ కీలక వికెట్లు తీసాడని గుర్తు చేశాడు.'మిచెల్ స్టార్క్, హజెల్ వుడ్ కాకుండా ఆసీస్‌కు అవసరమైన బ్రేక్ త్రూలు అందించింది ఎవరు? స్పిన్నర్ అయిన మాథ్యూ కుహ్నెమన్. అక్షర్ కూడా మనకు కీలకమైన వికెట్ అందించాడు. స్పిన్నర్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. వారు ఎప్పుడూ మెరుగ్గా రాణిస్తారు. రిస్ట్ స్పిన్నర్లు మ్యాచ్ విన్నర్లుగా నిలిచే సామర్థ్యం ఉంటుంది. కుల్దీప్ యాదవ్‌ను పక్కన పెట్టడం వెనుక ఉన్న లాజిక్ ఏంటో నాకు అర్థం కావడం లేదు. నేను అయితే కుల్దీప్, వాషింగ్టన్, అక్షర్ పటేల్ ముగ్గుర్ని ఆడించాలని చెబుతాను.కుల్దీప్ యాదవ్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. టెస్ట్‌ల్లో రాణించాడు. ఆసియా కప్‌లో అదరగొట్టాడు. టీ20 ఫార్మాట్‌లో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఆస్ట్రేలియన్ వికెట్లపై బంతి టర్న్ కాదని, అందుకే కుల్దీప్ యాదవ్ ఆడించలేదని చెప్పవచ్చు. కానీ ఇది అత్యంత ప్రమాదకరమైన స్టేట్‌మెంట్. ఇది నాకు అస్సలు అర్థం కాదు. అసలు 8 మంది బ్యాటర్ల కాంబినేషన్‌ను మర్చిపోండి. అత్యుత్తమ ఆటగాళ్లతో బరిలోకి దిగండి. 8 మంది బ్యాటర్లు ఎన్ని పరుగులు చేస్తారు?'అని క్రిష్ శ్రీకాంత్ విమర్శించాడు.

# 17 ఏళ్ల నిరీక్షణకు తెర: చరిత్ర సృష్టించిన తన్వీ శర్మ!

జూనియర్ బ్యాడ్మింట ప్రపంచ ఛాంపియన్‌షిప్ 2025లో ఇండియాకు చెందిన 16 ఏళ్ల షట్లర్ తన్వి శర్మ అద్భుతంగా రాణించింది. ఈ క్రమంలో భారతీయ అభిమానుల 17 ఏళ్ల నిరీక్షణ ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో తన్వీ శర్మ థాయ్‌లాండ్‌కు చెందిన అన్యపత్ ఫిచిత్‌ప్రీచాసక్ చేతిలో 7-15, 12-25 తేడాతో వరుస సెట్లలో ఓటమి చవిచూసింది. ఈ పరాజయం తర్వాత కూడా తన్వీ పేరు చరిత్రలో నమోదైంది. అయితే ఆమె సైనా నెహ్వాల్ సాధించిన విజయాన్ని పునరావృతం చేయలేకపోయింది.భారత షట్లర్ తన్వీ శర్మ ఫైనల్ వరకు అద్భుతంగా ఆడింది. అయితే ఫైనల్ పోరులో ఆమె కాస్త నిరాశపరిచే ప్రదర్శన కనబరిచింది. దీంతో ఆమెకు స్వర్ణానికి బదులు రజత పతకంతోనే సంతృప్తి చెందాల్సి వచ్చింది. ఫైనల్లో ఓటమి తర్వాత తన్వీ శర్మ మాట్లాడుతూ.. "రజత పతకం గెలిచినందుకు చాలా సంతోషంగా ఉంది, కానీ స్వర్ణం గెలవనందుకు కొంచెం నిరాశగా ఉంది. ఈ టోర్నమెంట్‌కు ముందు నేను పతకం గెలుస్తానని కూడా అనుకోలేదు, కాబట్టి ఈ పతకం నాకు చాలా విలువైనది" అని తెలిపింది.జూనియర్ బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 17 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఓ భారతీయ మహిళా క్రీడాకారిణి పతకం గెలవడం ఇదే.తన్వీ శర్మ కంటే ముందు 1996లో అపర్ణా పోపట్ రజత పతకాన్ని గెలుచుకుంది. ఆ తర్వాత 2006లో సైనా నెహ్వాల్ కూడా రజత పతకం సాధించింది. సైనా తన ప్రదర్శనను మెరుగుపరుచుకుని 2008లో స్వర్ణ పతకాన్ని కూడా గెలుచుకుంది. ఈ ఈవెంట్‌లో పతకం సాధించిన మూడో భారతీయ మహిళా క్రీడాకారిణి తన్వీ శర్మ. ఈ టోర్నమెంట్‌లో రజత పతకం సాధించిన భారతీయ ఆటగాళ్లలో పురుషులు కూడా ఉన్నారు

# నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు.. ఉత్కంఠ పోరులో బంగ్లాదేశ్‌కు చుక్కెదురు..!



మహిళల వన్డే ప్రపంచ కప్‌లో శ్రీలంక ఎట్టకేలకు బోణీ కొట్టింది. స్వదేశంలో వరుణుడి ప్రతాపానికి మ్యాచ్‌లు సాగక సెమీస్ రేసులో వెనకబడిన లంక.. ముంబైలో మురిసింది. ఆద్యంతం ఉత్కంఠగా సాగిన స్వల్ప స్కోర్ల మ్యాచ్‌లో ఏడు పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. అప్పటిదాకా గొప్పగా పోరాడిన బంగ్లా ప్లేయర్లు.. చివరి ఓవర్లో చేతులెత్తేశారు. వరిదాకా నిలబడి జట్టును గెలిపించాలనుకున్న నిగర్ సుల్తానా (77) సహా నాలుగు వికెట్లు పడడంతో బంగ్లాకు ఓటమి తప్పలేదు.వరల్డ్ కప్ ఆరంభ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు షాకిచ్చిన బంగ్లాదేశ్ ఆ తర్వాత నుంచి పరాజయాల బాటలోనే నడుస్తోంది. ఇంగ్లండ్, న్యూజిలాండ్‌పై చివరిదాకా పోరాడి ఓడిన బంగ్లా.. ఈసారి ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో కంగుతిన్నది. సొంతగడ్డపై ఒక్క విజయాన్ని చవిచూడని శ్రీలంక చేతిలో నిగర్ సుల్తానా టీమ్ 7 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.శ్రీలంక నిర్దేశించిన 203 పరుగుల ఛేదనలో యాభై రన్స్ లోపే మూడు కీలక వికెట్లు పడినా.. బంగ్లాదేశ్ మిడిలార్డర్ అద్భుతంగా పోరాడింది. కెప్టెన్ నిగర్ సుల్తానా (77 నాటౌట్), షమీన్ అక్తర్(67 రిటైర్డ్ హర్ట్)లు గొప్పగా ఆడినా.. చివరి ఓవర్లో లంక కెప్టెన్ చమరి ఆటపట్టు అద్భుతమే చేసింది. ఇద్దరిని ఎల్బీగా ఔట్ చేసిన తను జట్టును గెలిపించింది. చివరి ఓవర్లో 9 పరుగులు అవసరం కాగా.. మొదటి బంతికే రబేయా ఖాన్ ఎల్బీగా ఔటయ్యింది. రెండో బంతికి నిహిదా అక్తర్ రనౌట్. మూడో బంతికి సుల్తానా క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. అనంతరం మరుఫా అక్తర్ సైతం ఎల్బీగా ఔట్ కావడంతో లంక విబిరంలో సంబురాలు మొదలయ్యాయి. దాంతో.. మెగా టోర్నీలో ఆతిథ్య జట్టు పాయింట్ల ఖాతా తెరిచింది.మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంకకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు విఫలమైనవేళ.. కెప్టెన్ చమరి ఆటపట్టు(46) కీలక ఇన్నింగ్స్ ఆడింది. పవర్ ప్లేలో హాసిని పెరీరా(85)తో కలిసి స్కోర్ 60 దాటించింది. అయితే.. ఆటపట్టును ఔట్ చేసిన రబేయా ఖాన్ బంగ్లాకు బ్రేకిచ్చింది. అయినా.. నీలాక్షి డిసిల్వా(37) సాయంతో స్కోర్ బోర్డును ఉరికించింది పెరీరా. వీరిద్దరూ బంగ్లా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్ని స్కోర్ 170 దాటించారు.


# స్వల్ప ఛేదనలో మూడు వికెట్లు.. పోరాడుతున్న కెప్టెన్, షర్మీన్

శ్రీలంక నిర్దేశించిన స్వల్ప ఛేదనలో బంగ్లాదేశ్ పోరాడుతోంది. 2 4 పరుగులకే ఓపెనర్లు ఔట్ కావడంతో జట్టును గెలిపించే బాధ్యత మిడిలార్డర్‌పై పడింది. ఫామ్‌లో ఉన్నశోభన మిస్త్రీ(8)ని సుంగంధిక కుమారి వెనక్కి పంపి బంగ్లాకు షాకిచ్చింది. యాభై రన్స్ లోపే మూడు కీలక వికెట్లు పడినందున షర్మీన్ అక్తర్ (44 నాటౌట్), కెప్టెన్ నిగర్ సుల్తానా(16 నాటౌట్)లు ఆచితూచి ఆడుతున్నారు.ముంబైలోని డీవై పాటిల్ మైదానంలో శ్రీలంకను 202కే కట్టడి చేసిన బంగ్లాదేశ్ ఎప్పటిలానే ఛేదనలో అపసోపాలు పడుతోంది. శుభారంభమివ్వాల్సిన ఓపెనర్లు ఫర్గయా ఖాన్(7), రుబియా హైదర్ (0)లు నిరాశపరిచారు. ప్రబోధిని ఓవర్లో సున్నాకే రుబియా వెనుదిరగగా.. ఫర్గాన అనూహ్యంగా రనౌటయ్యింది.ఆ తర్వాత వచ్చిన శోభన మోస్త్రే (8)ను సుగంధిక బోల్తా కొట్టించింది.



చూస్తుండగానే మూడు వికెట్లు పడగా.. షర్మీన్ అక్తర్ (44 నాటౌట్), నిగర్ సుల్తానా(16 నాటౌట్) క్రీజులో పాతుకుపోయి స్కోర్ బోర్డును నడిపించారు. అయితే.. లంక బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ కారణంగా బౌండరీలు రావడం లేదు. వికెట్ కాపాడుకుంటున్న ఈ ఇద్దరూ జట్టుకు రెండో విజయం అందించేందుకు చెమటోడ్చుతున్నారు. 26 ఓవర్లకు స్కోర్? 82/3. ఇంకా బంగ్లా విజయానికి 121 పరుగులు కావాలి.


# శ్రీలంక కెప్టెన్ సరికొత్త చరిత్ర.. అరుదైన రికారు



శ్రీలంక మహిళ జట్టు కెప్టెన్ చమరి ఆటపట్టు.. సరికొత్త చరిత్ర సృష్టించింది. వన్డేల్లో 4000 పరుగుల మార్క్‌ను అందుకున్న తొలి శ్రీలంక ఉమెన్ క్రికెటర్‌గా ఆతపట్టు రికార్డుల్లోకెక్కింది. మహిళల ప్రపంచకప్-2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఆటపట్టు ఈ రికార్డు సాధించింది. ఆసియాలో ఈ రికార్డును సాధించిన నాలుగో క్రికెట్‌గా నిలిచింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. ఆటపట్టు ఈ మ్యాచ్‌లో 43 బంతులు ఎదురుకొని 6 ఫోర్లు, 2 సిక్సులతో 46 పరుగులు చేసింది. దీంతో శ్రీలంక 202 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఆ తర్వాత బంగ్లాదేశ్ కూడా విజయానికి దగ్గర వరకూ వెళ్లింది. చివరి ఓవర్‌లో 9 పరుగులు అవసరం కాగా, ఆటపట్టు అద్భుతమైన బౌలింగ్‌తో బంగ్లా బ్యాటర్లను కట్టడి చేసింది. దీంతో బంగ్లాపై శ్రీలంక 7 పరుగుల తేడాతో విజయం సాధించింది.

# అడిలైడ్‌లో భారత్ ప్రాక్టీస్

ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా టీం ఇండియా ఆసీస్‌తో మూడు వన్డేలు, ఐదు టి-20ల్లో తలపడనుంది. ఇందులో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో ఆస్ట్రేలియా విజయం సాధించింది. దీంతో 1-0 తేడాతో భారత్ వెనకంజలో ఉంది. ఈ క్రమంలో రెండు వన్డే కచ్చితంగా గెలిచి తీరాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పటికే అడిడైల్ చేరుకున్న భారత్.. అక్కడ ముమ్మరంగా సాధన ప్రారంభించింది. ఏడు నెలల విరామం తర్వాత మైదానంలోకి అడుగుపెట్టిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు తీవ్రస్థాయిలో నిరాశపరిచారు. రోహిత్ 8 పరుగులు చేయగా, కోహ్లీ డకౌట్ అయ్యాడు. దీంతో రెండో వన్డే ఈ ఇద్దరికి కూడ కఠిన పరీక్ష కానుంది. దీంతో రెండె వన్డేలో భారత్



తిరిగి పు?ంజుకొని.. మంచి విజయం సాధించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?



ఒక ప్రాకృతిక ఆహారం, దీని వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తేలికైన ఆహారంగా గుర్తించబడుతూ, జీర్ణ వ్యవస్థను శుభ్రపరచడం, శరీరానికి తేమను అందించడం వంటి గుణాలను కలిగి ఉంటుంది. అయితే, కొందరు పొట్లకాయ తిన్న తర్వాత కొన్ని ఆహారాలను తినటం వల్ల అసౌకర్యాలు లేదా ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు పాల ఉత్పత్తులు పొట్లకాయను తిన్న వెంటనే పాలు లేదా పాలతో తయారైన పదార్థాలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు రావచ్చు. పొట్లకాయలో తేమ ఎక్కువగా ఉండడం వల్ల పాలతో కలిసినప్పుడు అసౌకర్యం కలుగుతుంది. "ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు" సిట్రస్ ఫ్రూట్స్ నిమ్మకాయ, సీతాఫలం, మామిడిపండు వంటి పండ్లు పొట్లకాయ తిన్న వెంటనే తీసుకోవడం మంచిది కాదు. ఈ ఆహారాలు పొట్లకాయ జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించి, అమ్లత్వాన్ని పెంచుతాయి. మాంసం – పెరుగు జీర్ణ సమస్యలతో బాధపడే వారికి పొట్లకాయ తిన్న వెంటనే మాంసం, పెరుగు తినడం ప్రమాదకరమని చెబుతారు. వీటిలో రుచికి ఉపయోగించే మసాలాలు పొట్లకాయలోని తేలికతను తగ్గిస్తాయి. పొట్లకాయ తిన్న తర్వాత మజ్జిగ లేదా అత్యంత పులుపు కలిగిన పదార్థాలు తినడం వల్ల గ్యాస్ సమస్యలు రావచ్చు. దీనివల్ల జీర్ణ వ్యవస్థకు ఇబ్బంది కలుగుతుంది. "హాబీణజీతీ జూజీబితివనిబిబ: షుగర్ పేషెంట్స్‌కు ఈ ఫ్రూట్స్ యమ డేంజర్.. తినేముందు ఒక్కసారి ఆలోచించండి.." దుర్భాషలాడారంటూ కొడాలి నానిపై మహిళ ఫిర్యాదు ।బీ జీర్ణ సమస్యలు పొట్లకాయ తిన్న వెంటనే పైపైన గానీ, లోపల గానీ సమతుల్య ఆహారం తీసుకోకపోతే గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొన్ని ఆహారాలను పొట్లకాయతో కలిపి తింటే శరీరంలో రసాయన ప్రక్రియలు సమతుల్యత కోల్పోయి జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. పొట్లకాయ తక్కువ ఉష్ణోగ్రత కలిగిన ఆహారం కాబట్టి, దీని తర్వాత అధిక ఉష్ణోగ్రత కలిగిన ఆహారాలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేయదు. సురక్షితమైన ఆహార సూచనలు పొట్లకాయ తిన్న తర్వాత కొద్దిగా తేలికైన ఆహారం తీసుకోవాలి. పప్పు సారాలు, తక్కువ మసాలా ఉన్న కూరలు తీసుకోవడం ఉత్తమం, పొట్లకాయ తిన్న తర్వాత తక్కువగా నీరు తాగడం మంచిది. కానీ అధిక తేలికపాటి పిండిపదార్థాలు రోటీలు, ఉప్మా వంటి తేలికపాటి ఆహారాలు తినడం వల్ల శరీరానికి మంచి పోషణ దొరుకుతుంది. పొట్లకాయ తిన్న తర్వాత ఏ ఆహారాన్ని తినాలో, ఏది మానుకోవాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. శరీరంలో జీర్ణ ప్రక్రియల సమతుల్యతను ఉంచడం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. పై సూచనలు పాటించడం ద్వారా పొట్లకాయ తినడం వల్ల కలిగే పూర్తి ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు

# బియ్యం కడిగిన నీళ్ళు పారబోస్తున్నారా? ఇవి తెలుసుకోండి!

చాలామంది బియ్యం కడిగిన నీళ్లను పారబోస్తూ ఉంటారు. అయితే బియ్యం కడిగిన నీళ్ల పారబోయడం కంటే ఆ నీటిని ఉపయోగించుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్లల్లో బోలెడన్ని పోషకాలు ఉంటాయని ముఖ్యంగా బీ విటమిన్, ఈ విటమిన్, ఫాస్ఫరస్, పొటాషియంతో పాటు కొద్దిపాటి గంజి కూడా ఉంటుందని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్ళతో బోలెడు ప్రయోజనాలు బియ్యం కడిగిన నీళ్లను ఉపయోగించడం వల్ల మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుందని, ఇది మన జుట్టుకు కూడా మంచి ప్రయోజనాలను చేకూరుస్తుందని చెబుతున్నారు. మన ప్రధాన ఆహారమైన అన్నం వండేందుకు బియ్యాన్ని కడిగినప్పుడు ఆ కడిగిన నీటిని సహజంగా మనం పారబోస్తాము .అయితే అలా పారబోయకుండా ఆ నీటిని మళ్లీ మనం ఉపయోగించుకోవడం వల్ల లాభాలు చేకూరుతాయి. "నిత్యం యవ్వనంగా, అందంగా ఉండాలంటే ఇవి గుప్పెడు తినండి" జుట్టు ఆరోగ్యానికి బియ్యం కడిగిన నీళ్లు ముఖ్యంగా మన జుట్టు ఆరోగ్యానికి బియ్యం కడిగిన నీళ్లు ఉపయోగపడతాయి. బియ్యం కడిగిన నీళ్లల్లో ఉండే అమైనో ఆమ్లాలు, విటమిన్లు, ఖనిజాలు మన జుట్టు సంరక్షణకు ఎంతగానో దోహదం చేస్తాయి. శుభ్రంగా తల స్నానం చేసిన తర్వాత జుట్టు పైన బియ్యం కడిగిన నీళ్లను పోసి మసాజ్ చేసుకుంటే అందులో ఉండే పోషకాలు మన జుట్టు కుదుళ్ళకు అందుతాయి. దీనివల్ల జుట్టు ఊడిపోవడం, చిట్లిపోవడం, సున్నితంగా మారడం వంటి సమస్యలు తగ్గుతాయి. చర్మ ఆరోగ్యం కోసం బియ్యం కడిగిన నీళ్లు అంతేకాదు మన జుట్టు కూడా నిగారింపును సొంతం చేసుకుంటుంది. బియ్యం కడిగిన నీళ్లలో ఇనోసిటాల్, ఫిట్కి ఆసిడ్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మన చర్మాన్ని మృదువుగా మెరిసేలా చేస్తాయి. ముఖ్యంగా చర్మం రక్షించి తేమను ఇచ్చి చర్మం వాపును తగ్గిస్తాయి చర్మానికి



బియ్యం కడిగిన నీళ్లు ఎంతో మంచిది. ఇక బియ్యం కడిగిన నీళ్లను మరిగించి వాటిని తాగితే అవి మన జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి మలబద్ధకాన్ని అజీర్తిని నివారిస్తాయి. బియ్యం కడిగిన నీళ్లతో ఆరోగ్య ప్రయోజనాలిలా బియ్యం కడిగిన నీళ్లలో తక్కువ క్యాలరీలు ఉంటాయి. ఈ నీటిని మరిగించి తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కాబట్టి బరువు తగ్గడానికి కూడా ఇది దోహదం చేస్తుంది. బియ్యం కడిగిన నీళ్లు గుండె ఆరోగ్యానికి మంచి చేస్తాయి. రక్తపోటును తగ్గిస్తాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి కూడా ఉపయోగపడతాయి. మన శరీరానికి కావలసిన శక్తిని ఇస్తాయి. ఇంతకుముందు అన్నాన్ని వండేటప్పుడు గంజిని వార్చి ఆ గంజిని తాగే వాళ్ళు. గంజిని తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన శక్తి రావడమే కాక ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగేవి.

# అధిక రక్తపోటును తగ్గించే ఆహారాలు.. ట్రై చెయ్యండి!

ప్రస్తుతం చాలామంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య హైబీపీ. ప్రపంచంలో సగానికి పైగా జనం హైబీపీతో బాధపడుతున్నారు. మన జీవనశైలి విధానం, విపరీతమైన పని ఒత్తిడి, మన ఆహారపు అలవాట్లు వెరసి చాలామంది హై బీపీ బారిన పడుతున్నారు. హై బీపీ కారణంగా గుండె జబ్బులు, మూత్రపిండాలు దెబ్బ తినడం, పక్షవాతం వంటి అనేక సమస్యలతో ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారు. హై బీపీ ఉన్నవారు జాగ్రత్త ఇక హై బీపీ ని తగ్గించుకొని నార్మల్ గా జీవించాలంటే డాక్టర్లు సూచించిన మందులు వాడడంతో పాటు మన జీవనశైలిని కచ్చితంగా మార్చుకోవాలి. హైబీపీ ని కంట్రోల్ చేసుకోవడానికి మన ఆహారపు అలవాట్ల విషయంలో కూడా జాగ్రత్తలు వహించాలి. మరి హై బీపీ ఉన్నవారు ఆహారం విషయంలో మార్చుకోవాల్సిందేమిటి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. "ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు" హై బీపీ తగ్గించే ఆహారాలు హై బీపీ తో బాధపడేవారు ఉప్పు, కారాన్ని చాలా తక్కువ తినాలి. మసాలా ఫుడ్ కూడా ఎక్కువ తినకూడదు. హై బీపీ ఉన్నవారు బీపీ కంట్రోల్ లో ఉంచుకోవాలంటే ఆహార నియమాలను తప్పనిసరిగా పాటించాలి. బీపీని కంట్రోల్ చేసేందుకు ఉపయోగపడే కొన్ని ఆహారాలను తినడం ఎంతో మంచిది. పొటాషియం ఎక్కువగా ఉన్న ఆహారాలతో బీపీ కంట్రోల్ ఇక అటువంటి ఆహారాలలో పండ్లు కీలక భూమిక పోషిస్తాయి. అరటి పండ్లు కివి పండ్లు బ్లూబెర్రీ, బత్తాయిలు, కమలాలు, నారింజ పండ్లు, అవకాడో, బీట్రూట్, పాలకూర, వైట్ బీన్స్, వెల్లుల్లి, సాల్మన్ చేప, ఓట్స్ ఇలా అనేక ఆహారాలు మన హైబీపీని నియంత్రించడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. పొటాషియం ఎక్కువగా ఉన్న పదార్థాలను తీసుకుంటే మన బీపీ కంట్రోల్ లోకి వస్తుంది.




# వేగంగా తింటున్నారా..? జరిగేది ఇదే..!



వేగంగా ఆహారం తినడం అనేది చాలామందిలో కనిపించే అలవాటు. అయితే ఈ అలవాటు శరీరంలో అనేక సమస్యలను కలిగిస్తుంది. వేగంగా తినడం వల్ల కలిగే కొన్ని ప్రధాన సమస్యలు.వేగంగా ఆహారం తినడం వల్ల కలిగే నష్టాలు చాలా ఉన్నాయి. ఇది మన శరీరాన్ని అనేక రకాలుగా ప్రభావితం చేస్తుంది. వేగంగా ఆహారం తినడం వల్ల కలిగే ప్రధాన నష్టాలు: వేగంగా తిన్నప్పుడు మనం ఎక్కువగా గాలిని మింగుతాము. ఇది అజీర్తి, గ్యాస్, అధిక ఆమ్లత్వం వంటి సమస్యలకు దారితీస్తుంది. వేగంగా తినడం వల్ల మనం ఎప్పుడు పూర్తిగా తిన్నామో గ్రహించలేము. దీని వల్ల మనం అవసరమైన దానికంటే ఎక్కువగా తింటాము, ఫలితంగా బరువు పెరుగుతాము. వేగంగా తినడం వల్ల మన గుండె రేటు పెరుగుతుంది. " అధిక రక్తపోటును తగ్గించే ఆహారాలు.. ట్రై చెయ్యండి!" ఇది గుండె జబ్బులకు దారితీసే అవకాశం ఉంది. వేగంగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. ఇది డయాబెటిస్‌కు దారితీసే ప్రమాదాన్ని పెంచుతుంది.వేగంగా తిన్నప్పుడు ఆహారం గొంతులో ఇరుక్కోవడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది.వేగంగా తిన్నప్పుడు ఆహారం సరిగ్గా నమిలకుండా ఉంటుంది. దీని వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు సరిగ్గా లభించవు. వేగంగా తినడం వల్ల కలిగే ఇతర నష్టాలు: మానసిక ఒత్తిడి నిద్రలేమి చర్మ సమస్యలు జుట్టు రాలడం వేగంగా తినకుండా ఉండడానికి చిట్కాలు: ప్రతి నోటికొక ముద్ద మాత్రమే తీసుకోండి.ఆహారాన్ని బాగా నమిలి తినండి.ఆహారం తింటున్నప్పుడు చుట్టూ ఉన్న వారితో మాట్లాడకుండా ఉండండి. ఆహారం తినేటప్పుడు మీరు తినే ప్రతి ముద్దను ఆస్వాదించండి.ఆహారం తినే ముందు మరియు తరువాత నీరు తాగండి.చిన్న చిన్న భోజనాలు చేయండి. "ఊఎటవతీజీఎజీట: ఆ హోటళ్లు, రెస్టారెంట్లలో తింటే.. డైరెక్ట్ గా అక్కడికే..!" ముగింపు: వేగంగా తినడం వల్ల కలిగే నష్టాలు చాలా ఉన్నాయి. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలంటే నెమ్మదిగా మరియు ఆనందంగా ఆహారం తినడం అలవాటు చేసుకోవాలి. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే తప్పకుండా వైద్యుడిని సంప్రదించండి.

# గుడ్డు మరియు చికెన్‌లో ఏది బెస్ట్.. పోషకాలు, ఆరోగ్య బెనిఫిట్స్ తెలుసుకోండి


పిల్లల నుంచి పెద్దల వరకు రోజువారీ ఆహారంలో కోడిగుడ్లు, చికెన్ ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఆరోగ్యం కోసం రోజుకో గుడ్డు తీసుకుంటూ, ఆదివారం వస్తే చికెన్ తప్పనిసరిగా ఉండేలా చూసుకునేవారు కోకొల్లలు. ఈ రెండూ కోడికి సంబంధించినవే కాగా ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. మరి వీటిలో ఏది తినడం మంచిదో తెలుసుకుందాం. చికెన్ మరియు గుడ్లలో విటమిన్లు మరియు మినరల్స్ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ రెండింటినీ తగినంత పరిమాణంలో తినడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణను ప్రోత్సహిస్తాయి. బరువు తగ్గడంతో పాటు వెయిట్ నిర్వహణలో సహాయపడతాయి. హృదయారోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి. "రాగి సంగటిని నాటు కోడితో కలిపి తింటున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి"



పోషకాహార నిపుణుల ప్రకారం ఈ రెండింటినీ పోల్చి చూస్తే.. 100 గ్రాముల చికెన్‌లో 30 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. అదే ఉడికించిన గుడ్లలో అయితే 12.6 గ్రాములు మాత్రమే ఉంటుంది. చికెన్ మరియు గుడ్డు రెండూ కూడా పూర్తిస్థాయి ప్రొటీన్లు కలిగిన ఆహారపదార్థాలుగా ప్రసిద్ధి చెందాయి. అయినప్పటికీ గుడ్డుతో పోలిస్తే చికెన్ లో వీటి పరిమాణం ఎక్కువగా ఉంటుంది. ఈ రెండింటిలో శరీరానికి అవసరమైన 9 అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి ప్రోటీన్ సంశ్లేషణలో సహాయపడతాయి. చికెన్ మరియు గుడ్లు రెండూ కూడా మొక్కల ప్రోటీన్‌ల కంటే మెరుగ్గా జీర్ణమవుతాయి. ప్రతిరోజూ తప్పనిసరిగా తినాల్సిన పోషకాలుగా వీటిని చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఇవి కండరాలను నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, హార్మోన్లు మరియు న్యూరోట్రాన్స్‌మిటర్‌లను సృష్టించడంలో సహాయపడతాయి. గుడ్డు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉన్నప్పటికీ చికెన్ జీర్ణం అయ్యేందుకు ఎక్కువ సమయం పడుతుంది. గుడ్లు 97 శాతం, చికెన్ 94 శాతం చొప్పున డైజెస్ట్ అవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీనర్థం చికెన్ కంటే గుడ్లు అమినో యాసిడ్‌లను ఎక్కువగా ఉపయోగించగలవు. చికెన్ తీసుకోవడం ద్వారా ః విటమిన్లు మరియు ఐరన్ వంటి పోషకాలు శరీరానికి సమృద్ధిగా అందుతాయి. ఇక గుడ్లు కేవలం ప్రొటీన్స్ మాత్రమే కాకుండా ః12 మరియు కోలిన్ వంటి ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలకు నిలయం. రెండూ ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు గుడ్లు దురం పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.


# ఎలుకల బెడదను తగ్గించే మొక్కలు.. ఇవి ఇంట్లో పెంచుకుంటే?

ఎలుకలు మన నివాసాలలో , పంటలలో కీటకాలు, వ్యాధులను వ్యాప్తిచేస్తాయి. దీని వల్ల మన ఆరోగ్యాన్ని, ఆస్తికి హాని కలిగిస్తాయి. ఎలుకలను నివారించడానికి మార్కెట్లో సులభంగా దొరికే రసాయనాలను ఉపయోగించడం సాధారణమైనదే. కానీ అవి ఆరోగ్యానికీ, పర్యావరణానికీ హానికరం. అందుకే సహజ పద్ధతులు, ముఖ్యంగా కొన్ని వాసనలతో ఎలుకలను ఆకర్షించకుండా, తరిమి కొట్టే మొక్కలను ఉపయోగించడం ఉత్తమమైన పద్ధతి.1. పుదీనాపుదీనా వాసన ఎలుకలకు అసహ్యంగా ఉంటుంది. పుదీనాలో ఉండే వాసన ఎలుకలను తట్టుకోలేరు. ఈ మొక్కలను ఇంటి పరిసర ప్రాంతాల్లో పెంచడం లేదా పుదీనా ఆకులను ఎక్కడ ఎలుకలు ఎక్కువగా కనిపిస్తాయో ఆ ప్రదేశంలో ఉంచడం ద్వారా ఎలుకలను తరిమి పెట్టవచ్చు. అలాగే, పుదీనా నూనెను కూడా నీటిలో కలిపి స్ప్రే చేయడం ద్వారా వాసనను కొనసాగించవచ్చు."పేరు గొప్ప ఊరు దిబ్బ..2. లావెండర్‌లావెండర్‌కున్న సువాసన ఎలుకలకు అస్సలు నచ్చదు. ఇంట్లో లావెండర్ మొక్కలను పెంచితే ఎలుకల సమస్య నుంచి బయటపడవచ్చు. రోజ్‌మేరీ వాసన ఎలుకలకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. ఇంట్లో రోజ్‌మేరీని నాటితే ఎలుకలు ఉండవు. నిమ్మగడ్డి వాసన తాజాగా ఉంటుంది. ఈ వాసన అంటే ఎలుకలకు అస్సలు నచ్చదు. నిమ్మగడ్డి మొక్కలను ఇంట్లో ఉంచితే ఎలుకల బెడద తప్పుతుంది.3. కృష్ణతులసికృష్ణతులసి, మన సంస్కృతిలో పవిత్రమైన మొక్కగా ప్రాముఖ్యత పొందినది. ఇది శక్తివంతమైన వాసన కలిగినందువల్ల ఎలుకలకు నచ్చదు. ఇంటి ముందర లేదా తోటలో కృష్ణతులసి మొక్కలను పెంచడం ద్వారా ఎలుకలను నివారించవచ్చు. ఈ మొక్కల నుంచి వచ్చే సహజ వాసన ఎలుకలను తరిమే శక్తిని కలిగి ఉంటుంది.4. నీలగిరినీలగిరి మొక్క వాసన కూడా ఎలుకలకు ఇష్టపడే వాసనం కాదు. నీలగిరి నూనెను నీటిలో కలిపి ఎలుకలు ఉండే ప్రాంతంలో పిచికారీ చేయడం, లేదా నీలగిరి ఆకులను ఉంచడం ద్వారా ఎలుకలను నివారించవచ్చు. దీనిలో ఉండే వాసన అనేక జంతువులను దూరంగా ఉంచుతుంది.




# సిద్ధు 'తెలుసు కదా'.. 4 రోజుల్లో ఎంత రాబట్టిందంటే?


: దీపావళి ఫెస్టివల్ కానుకగా ఆడియన్స్ ముందుకు తెలుసు కదా మూవీ రీసెంట్ గా వచ్చిన సంగతి తెలిసిందే. రొమాంటిక్, మ్యూజికల్ ఎంటర్టైనర్ గా రూపొందిన ఆ సినిమాలో టాలీవుడ్ యంగ్ హీరో, స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ లీడ్ రోల్ పోషించారు. కేజీఎఫ్ శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా హీరోయిన్లుగా సినిమాలో యాక్ట్ చేశారు. శ్రీనివాస్ రెడ్డి, హర్ష చెముడు కీలక పాత్రల్లో కనిపించగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందించారు. ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన తెలుసు కదా మూవీతో దర్శకురాలిగా మారగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించారు. అక్టోబర్ 17వ తేదీన ప్రపంచవ్యాప్తంగా సినిమాను రిలీజ్ చేశారు. ఇప్పుడు నాలుగు రోజులకు గాను వసూళ్ల లెక్కలను మేకర్స్ తాజాగా రివీల్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా 16.3 కోట్ల రూపాయలు వసూలు చేసిందని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. తెలుసు కదా మూవీ హవా చూపిస్తుందని, పెద్ద స్క్రీన్లపై ప్రత్యేకమైన ప్రేమకథను మిస్ అవ్వకండంటూ కోరుతూ పోస్టర్ రిలీజ్ చేశారు. అయితే మేకర్స్ చెప్పినట్లు తెలుసు కదా మూవీ ప్రత్యేకమైన స్టోరీ. కానీ చాలా మంది ఆడియన్స్ ను కన్ఫ్యూజ్ చేసింది. కథకు కనెక్ట్ అయిన వాళ్లకు మాత్రం సినిమా బాగా మెప్పించింది. యూత్ ను అలరించింది. దీంతో సినిమా మిక్స్ డ్ మౌత్ టాక్ అందుకుంది. మల్టీ లేయర్ నారేటివ్ వల్ల అందరికీ మూవీ కనెక్ట్ కాలేకపోయింది!మూవీలో సిద్ధూ ఓ అనాథ పాత్రలో వరుణ్ గా కనిపిస్తారు. తనకంటూ ఓ ఫ్యామిలీ కావాలని కోరుకునే ఆయన.. కాలేజీ




రోజుల్లోనే రాగ (శ్రీనిధి శెట్టి)తో లవ్ లో పడతారు. అంతే కాదు ఆమెనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటారు. కానీ అది కుదరదు. రాగ అతడిని పెళ్లి చేసుకునేందుకు ఓకే చెప్పదు. ఆ తర్వాత పెళ్లి చేసుకుందామని సంబంధాలు వెతుకుతాడు. ఆ సమయంలో అంజలి (రాశీ ఖన్నా)తో మనసు కలవడంతో మ్యారేజ్ చేసుకుంటారు. పిల్లలు కందామంటే ఓ సమస్య వస్తుంది. రాగ మళ్లీ వరుణ్ లైఫ్ లోకి వస్తుంది. అసలేంటి ఆ సమస్య? రాగ ఎందుకు మళ్లీ వచ్చింది? ముందుకు ఎందుకు వదిలేసింది? ఆమె వల్ల అంజలి, వరుణ్ మధ్య ఏం జరిగింది? చివరకు ఏమైంది? అనేది మూవీ. మరి మీరు తెలుసు కదా చూశారా?

# అఫిషియల్... రష్మిక సినిమాలో పుష్ప స్టార్

పుష్ప సినిమాలో కీలక పాత్రలో నటించిన స్టార్ నటుడు తారక్ పొన్నప్ప మరో క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగం అయ్యాడు. ఈ మధ్య కాలంలో ఈయన విలనిజంకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. అందుకే కన్నడ సినిమాలతో పాటు తెలుగులో వరుస ఆఫర్లను దక్కించుకుంటున్నాడు. కేజీఎఫ్ సినిమాతో నటుడిగా గుర్తింపు దక్కించుకున్న పొన్నప్ప నుంచి ముందు ముందు మరిన్ని సినిమాలు రాబోతున్నాయి. దీపావళి సందర్భంగా తాను నటించబోతున్న కొత్త సినిమాను పొన్నప్ప అధికారికంగా ప్రకటించాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది పొన్నప్ప నటించబోతున్న క్రేజీ ప్రాజెక్ట్‌గా చెప్పుకోవచ్చు. ప్రస్తుతానికి ఈ సినిమా గురించి షూటింగ్ అప్‌డేట్ లేదు, కానీ తాను సినిమాలో నటిస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించడం ద్వారా పొన్నప్ప అందరి దృష్టిని ఆకర్షించాడు. రష్మిక మందన్న హీరోయిన్‌గా మైసా... రష్మిక మందన్న హీరోయిన్‌గా రవీంద్ర పుల్లె దర్శకత్వంలో రూపొందుతున్న మైసా సినిమా గురించి అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి అంచనాలు పెరుగుతూ వచ్చాయి. మైసా లో రష్మిక లుక్‌కి అంతా కూడా ఫిదా అయ్యారు. సినిమా షూటింగ్ ప్రారంభం అయిందని, త్వరలోనే సినిమాను ముగించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సినిమాపై ఉన్న అంచనాల నేపథ్యంలో చాలా స్పీడ్‌గా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కేవలం తెలుగు, హిందీ అని కాకుండా అన్ని భాషల్లోనూ ఈ సినిమా విడుదల కాబోతుంది. రష్మిక మందన్న నటిస్తున్న ఈ లేడీ ఓరియంటెడ్ యాక్షన్ థ్రిల్లర్‌ను పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల చేయబోతున్నారు. అలాంటి పాన్ ఇండియా మూవీ లో రష్మిక మందనతో పాటు తారక్ పొన్నప్ప ముఖ్య పాత్రలో నటించడం ద్వారా కెరీర్ కి మంచి ఊపు దక్కినట్లు అవుతుందని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.తారక్ పొన్నప్ప ముఖ్య పాత్రలో.. దేవర సినిమాలో తన నటనతో ఆకట్టుకున్న తారక్ పొన్నప్ప సినిమాల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాడని తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో ఆయన విలన్‌గానే కాకుండా లీడ్ రోల్స్ లోనూ నటించేందుకు ఆఫర్లు వచ్చాయట. కానీ ఈ నటుడు కథల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్న కారణంగా ఆ సినిమాలను చేయలేదని



తెలుస్తోంది. ఇప్పుడు రష్మిక మందన్న మైసా సినిమాలో నటించడం వల్ల తన స్టార్‌డంను ఈ నటుడు మరింతగా పెంచుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అన్‌ఫార్ములా ఫిల్మ్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాకు జేక్స్ బెజోయ్ సంగీతాన్ని అందిస్తున్నారు. మరిన్ని సినిమా ఆఫర్లు ఈ సినిమా తర్వాత వస్తాయనే ధీమాను ఈ నటుడు సన్నిహితుల వద్ద చెబుతున్నాడని తెలుస్తోంది. రష్మిక థామా సినిమా నేడే విడుదల రష్మిక మందన్న నేడు థామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. సినిమాకు పాజిటివ్ రివ్యూలు వచ్చి, భారీ వసూళ్లు నమోదు అవుతే వెంటనే మైసా సినిమా పూర్తి చేసి వచ్చే ఏడాది సమ్మర్ వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. రష్మిక మందన్న పాన్ ఇండియా రేంజ్‌లో మరింత స్టార్‌డం దక్కించుకునే విధంగా ఈ సినిమా ఫలితం ఉంటుంది అని ఆమె అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి నటనతో రష్మిక తన సినిమా సినిమాకు స్థాయిని పెంచుకుంటుంది. కనుక మైసా సినిమా ఆమెకు మరో మైల్‌స్టోన్ మూవీగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అదే నిజం అయితే నటుడు తారక్ పొన్నప్ప సైతం మంచి ఇమేజ్‌ను మైసాతో దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి.



# సీనియర్ల హీరోల రచ్చకు థియేటర్లు దద్దరిల్లాల్సిందే!

ఈ ఇయర్ పండక్కి రిలీజైన సంక్రాంతికి వస్తున్నాం సినిమా మంచి బ్లాక్ బస్టర్ అవడమే కాకుండా వెంకటేష్ కెరీర్లోనే హయ్యెస్ట్ కలెక్షన్స్ సాధించిన సినిమాగా నిలిచింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతికి వస్తున్నాం భారీ హిట్ అయిన నేపథ్యంలో మంచి జోష్ లో ఉన్నారు వెంకీ. ఆ సక్సెస్ ను జాగ్రత్తగా కాపాడుకోవాలని డిసైడ్ అయిన వెంకీ, తన నెక్స్ట్ మూవీని త్రివిక్రమ్ దర్శకత్వంలో చేస్తున్న సంగతి తెలిసిందే. కీలక పాత్రలో వెంకటేష్ ఆల్రెడీ త్రివిక్రమ్ తో సినిమాను స్టార్ట్ చేసిన వెంకటేష్, ఆ సినిమాతో పాటూ మరో సినిమాలో కూడా నటిస్తున్నారు. అయితే ఆ సినిమాలో వెంకీ హీరో కాదు, అలాగని గెస్ట్ రోల్ కూడా కాదు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మన శంకరవరప్రసాద్ గారు మూవీలో వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారని ఎప్పటినుంచో వార్తలొస్తున్నాయి. చిరూతో జాయిన్ అయిన వెంకీ మన శంకరవరప్రసాద్ గారు మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, మధ్యలో దీపావళి సందర్భంగా కొంత బ్రేక్ వచ్చింది. ఇప్పుడు దీపావళి తర్వాత తిరిగి షూటింగ్ మొదలవగా, ఇవాళ(అక్టోబర్ 21) వెంకీ ఈ మూవీ షూటింగ్‌లో జాయిన్ అయినట్టు తెలుస్తోంది. సినిమాలోని వెంకటేష్ కు సంబంధించిన సీన్స్ మరియు ఓ సాంగ్ ను కూడా ఒకే షెడ్యూల్ లో పూర్తి చేయనున్నారట డైరెక్టర్ అనిల్. చిరూ, వెంకీ కలిసి మొదటిసారి.. కాగా మన శంకరవరప్రసాద్ గారు మూవీలో వెంకటేష్ క్యారెక్టర్ సినిమా సెకండాఫ్ లో కనిపించనున్నారని తెలుస్తోంది. అనిల్ రావిపూడి డిజైన్ చేసిన క్యారెక్టర్ నచ్చడంతో వెంకటేష్ వెంటనే ఈ సినిమాలో నటించడానికి ఒప్పుకోగా, ఈ పాత్ర చేసినందుకు వెంకటేష్ కు సాలిడ్ రెమ్యూనరేషన్ కూడా ఇస్తున్నారు. చిరూ, వెంకీ కలిసి మొదటిసారి ఓ సినిమాలో నటిస్తుండటం, దానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తుండటంతో ఈ మూవీపై అందరికీ భారీ అంచనాలు నెలకొన్నాయి. మామూలుగానే అనిల్ రావిపూడి సినిమా అంటే థియేటర్లలో ఆడియన్స్ రచ్చ చేయడం ఖాయం. అలాంటిది ఇప్పుడు చిరూ, వెంకీ కలిసి ఒకేసారి స్క్రీన్ పై కనిపిస్తే ఇక ఆడియన్స్ రచ్చను తట్టుకోవడం కష్టమేనని చెప్పొచ్చు.



# భార్యతో కలిసి తొలి దీపావళి జరుపుకున్న చైతూ.. ఫోటోలు వైరల్!

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలోకి కింగ్ నాగార్జున వారసుడిగా అడుగుపెట్టారు నాగచైతన్య. హిట్ ఫ్లాప్ తో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేస్తున్నారు. కానీ తండ్రికి తగ్గ స్టార్ స్టేటస్ అయితే లభించలేదు అని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా సినిమాల సంగతి పక్కన పెడితే.. వ్యక్తిగతంగా పలుమార్లు వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ప్రముఖ హీరోయిన్ సమంతను ప్రేమించి మరీ పెళ్లి చేసుకున్న ఈయన.. పెళ్లయిన నాలుగేళ్లకే విడాకులు ఇచ్చి ఆమెకు దూరం అయ్యారు. 2021లో విడాకులు తీసుకోగా.. 2022లో శోభితతో ఒక రెస్టారెంట్లో కనిపించి అనుమానాలకు ఆజ్యం పోశారు. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య ఏదో ఉందనే వార్తలు రాగా గత ఏడాది నిశ్చితార్థం చేసుకొని అందరిని ఆశ్చర్యపరిచారు. ఇక అదే ఏడాది నవంబర్లో అన్నపూర్ణ స్టూడియోలో కుటుంబ సభ్యులు ,సన్నిహితుల మధ్య శోభిత ధూళిపాళ్లతో ఏడడుగులు వేశారు నాగచైతన్య. ఇదిలా ఉండగా వివాహం జరిగిన తర్వాత శోభితతో పలు ఈవెంట్లకు, సినిమా ఫంక్షన్లకు, పెళ్లిళ్లకు హాజరవుతూ తెగ సందడి చేస్తున్నాడు నాగ చైతన్య. అందులో భాగంగానే తాజాగా భార్యతో కలిసి తొలి దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నట్లు తెలుస్తోంది. భార్యతో కలిసి తొలి దీపావళి పండుగ అంటూ కొన్ని ఫోటోలను సోషల్ మీడియా ద్వారా కూడా షేర్ చేసుకున్నారు. ఇందులో కుర్తీలో చాలా అందంగా ముస్తాబైన నాగచైతన్య.. అటు శోభిత కూడా పర్పుల్ డ్రెస్ లో మరింత అందంగా కనిపించింది. వీరిద్దరూ తమ ఇంట తొలి దీపావళి పండుగను జరుపుకున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అభిమానులు లవ్ ఎమోజీలతో కామెంట్ చేస్తున్నారు. నాగచైతన్య సినిమాల విషయానికొస్తే.. తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నాగచైతన్య.. ఇప్పుడు కార్తీక్ దండు దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఎన్సీ 24 అనే వర్కింగ్ టైటిల్ తో రాబోతున్న ఈ చిత్రం పాన్ ఇండియా పౌరాణిక థ్రిల్లర్ గా రాబోతున్నట్లు సమాచారం. ఇందులో స్పర్శ్ శ్రీనివాస కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. శోభిత ధూళిపాల విషయానికి వస్తే.. పేరుకే తెలుగమ్మాయి అయినప్పటికీ బాలీవుడ్ పరిశ్రమ ఈమెను బాగా ఆదరించింది. అక్కడే పలు చిత్రాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. పెద్దగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం లేని ఈమె.. ఎప్పుడైతే నాగచైతన్యతో ప్రేమలో పడిందో అప్పటినుంచి టాలీవుడ్ లో టాక్ ఆఫ్ ది టౌన్ ద మారిపోయింది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**